నేడు యథావిధిగా మీకోసం : కలెక్టర్

విశాలాంధ్ర-భీమవరం: నేడు సోమవారం కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) యథావిధిగా పనిచేస్తుం దని, తమ అర్జీల పరిస్థితిని కాల్ సెంటర్ 1100 సేవలను కూడా ప్రజలు వినియోగిం చుకోవచ్చని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ సోమవారం ఉదయం 10 గం. నుండి మ.1.30 గం. వరకు ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరిస్తామని వివరి ంచారు. ప్రజలు తమ అర్జీదారులు మీకోసం.ఏపీ.గవ్.ఇన్ లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్ర మాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు.

విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

మేలు జాతి పశు గణాభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-పెదవేగి: గ్రామాల్లో మేలు జాతి పశుగణాభివృద్ధికి పశుసంవర్ధక శాఖ అధికారులు కృషి చేయాలని, తద్వారా పశు వుల పెంపకం దారులకు, పాడి రైతులకు ఎంతో మేలు కలుగు తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మర్యాదపూర్వ కంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలను పుష్ప గుచ్చాలను అందజేశారు. సంచార విధానంలో పశువులలో కృత్రిమ గర్భధారణకు పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఉపయోగించే లిక్విడ్ నైట్రోజన్ కంటైనర్లను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పరిశీలించారు.

ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యలు

మంత్రి పార్థసారథి

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండలం తోకల పల్లి గ్రామంలో కొల్లేరు పరిధిలో గల రైతులతో సమావేశమై వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి రైతులు హామీ ఇచ్చారు. రైతులతో ముఖాముఖి అయ్యారు. ఆదివారం ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు, అప్కాబ్ ఛైర్మెన్ గన్ని వీరాంజనేయులు, వడ్డెర కార్పొరేషన్ ఛైర్ పర్సన్ ఘంటశాల వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొల్లేరు పరిధిలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంబంధిత అంశాలపై రైతులు తమ విన్నపాలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి సమ స్యను పరిష్కారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతల పూడి మాజీ శాసనసభ్యులు గంటా మురళీ, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు నిమ్మల దొరబాబు, జనసేన, తెలుగు దేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు, ఏఎంసీ ఛైర్మెన్, గ్రామ అధ్యక్షులు, కొల్లేరు రైతులు, ప్రజాప్రతినిధులు, అటవీ శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నాలుగు కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు

మంత్రి కొలుసు పార్థసారథి

విశాలాంధ్ర-నిడమర్రు: గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య లేకుండా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆది వారం నిడమర్రు మండలం పతేపురం గ్రామంలో నూతనంగా రూ 3 కోట్ల 97 లక్షలతో నిర్మించనున్న 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకు స్థాపన చేశారు. అనంతరం పత్తేపురం గ్రామంలో సామూహిక గృహప్రవే శాలు నిర్వహించి లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారులకు ఇంటి తాళం చెవులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మల దొరబాబు, టీడీపీ,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర-పెదవేగి: మండలం పినకడిమి గ్రామంలో ఇటీవల పాముకాటుకు గురై అనారోగ్యం బారిన పడి చికిత్స పొందిన పామర్తి ఝాన్సీ రాణి అనే మహిళకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1లక్షా యాభై వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధితురాలి ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా చెక్కును అందించి ఆర్థికంగా అండగా నిలిచారు.బాధితురాలి యోగక్షేమాలు, కుటుంబ సభ్యుల క్షేమ సమా చారాలు అడిగి తెలుసుకున్న చింతమనేని ప్రభాకర్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం గ్రామంలో ఉన్న కాలనీ రోడ్లను పరిశీలించి, శుభ్రత పాటించకపోవటం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల కోసం నిర్మించిన రహదారులను శుభ్రతగా ఉంచటం, సద్విని యోగం చేసుకోవటం సంబంధిత అధికారులతో పాటు స్థానిక కూటమి నాయకులు, ప్రజల సామాజిక బాధ్యత అని, గ్రామాల్లో రోడ్లు, డ్రైయిన్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, తద్వారా ప్రజలు అనారోగ్య బారిన పడకుండా జీవించేందుకు దోహదపడుతుందని సూచించారు.

ఆదిత్య కృష్ణంరాజుకు ఇటి టెక్- 2025 అవార్డు

విశాలాంధ్ర-భీమవరం: ఆదిత్య స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వి.కె.పి.ఎస్. హెచ్.కృష్ణంరాజు ప్రతిష్టాత్మక బెస్ట్ స్కూల్ ఇటి టెక్-2025 అవార్డు అందుకుంటున్నారు. హైదరాబాద్ లో జరిగిన బెస్ట్ స్కూల్ లీడర్స్ అవార్డు ప్రదానోత్సవంలో బ్రెయిన్ ఫిడ్ చైర్మన్ బ్రహ్మం చేతుల మీదుగా కృష్ణంరాజు ఈ అవార్డు అందుకున్నారు. ఎక్సలెన్స్ ఇన్ ఇన్నోవేటివ్ టీచింగ్ ప్రాక్టీసెస్, ఎక్సలెన్స్ ఇన్ ఇన్స్పిరే షనల్ లీడర్ షిప్ అంశాల్లో విశేష ప్రతిభ కనపరిచిన రాష్ట్ర వ్యాప్తంగా మొదటి 20 స్థానాల్లో నిలిచిన ఆదిత్య స్కూల్ నిలిచింది. కృష్ణంరాజుకు స్కూల్ స్కూల్‌హెడ్ మాస్టారు టి.శ్రీనివాస్, బి.యుగసుధ, ఉపాధ్యా యులు కె.వి.సత్యనారాయణ, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ముమ్మరంగా రబీ ఆకుమడులు

విశాలాంధ్ర-ఉండి : మండల పరిధిలోని పలు గ్రామాలలో రబీ (దాల్వ) ఆకుమడులలో రైతన్నలు బిజీబిజీగా నిమగ్న మయ్యారు. ఆకుముడులను చదును చేసి విత్తనాలను చల్లే పనులు చేపట్టారు. మండల పరిధిలో 19 గ్రామాలలో పదివేల 815 ఎకరాలు వరి సాగు అవుతుంది. 10815 ఎకరాలకు సంబంధించి ఆకుముడులను రైతులు సిద్ధం చేసుకుంటు న్నారు. అక్కడక్కడ సాగునీరు అందక రైతులు విలవిలాడుతున్నారు.

పరిసరాలు పరిశ్రుభతే ప్రజారోగ్యం

విశాలాంధ్ర- కొయ్యల గూడెం : పరిసరాలు పరిశు భ్రంగా ఉన్నప్పుడే తమ వీధులన్నీ అందంగా ఉంటాయని, ప్రజా ఆరోగ్యం మెరుగుగా ఉంటుందని, పరింపుడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి పేర్కొన్నారు. స్థానిక అశోక్ నగర్ లో రోడ్లపై మెట్లు కట్టడం, గోడ నిర్మాణాన్ని పంచాయతీ రోడ్డుపై నిర్మించడంపై, కనీసం మంచినీటి పైపులైను రిపేర్ వచ్చిన రిపేరు చేయడానికి కూడా వీలు లేకుండా నిర్మాణాలు చేయడంపై, వీధులన్నీ ఇరుకుగా తయారయ్యా యన్నారు. ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేవారు పంచాయతీకి వీధి రోడ్డుకి కనీసం మూడు అడుగుల దూరం వదిలి ఇల్లు నిర్మించుకోవాలని ఆమె సూచించారు. ఇండ్లల్లో నుండి తీసుకువచ్చిన తుక్కును డ్రైనేజీలో వేయటం వలన మురికి నీరు వెళ్లక దోమలు పెరిగి,వ్యాధులు ప్రభల్లే అవకాశాలు ఉన్నాయని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే, మన గ్రామాభివృద్ధి మన చేతుల్లోనే ఉందని ప్రతి ఒక్కరూ ఆలోచించి ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని విజయ కుమారి పేర్కొన్నారు.

అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

- సీసీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య

విశాలాంధ్ర-ఏలూరు: అసంఘటిత రంగ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలని వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఏలూరు మెయిన్ బజారులో ఏలూరు పట్టణ జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘం (ఏఐటీయూసీ)సర్వసభ్య సమా వేశం సంఘం అధ్యక్షులు పుప్పాల కన్నారావు అధ్యక్ష తన జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే, సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గంపై పెను దాడులకు పూనుకుంటున్నాయని విమర్శించారు. 105 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఏఐటీయూసీ భారతదేశ ఉద్యోగ, కార్మిక వర్గానికి అనేక ఉద్యమాలు ద్వారా సాధించిన 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం మార్పు చేస్తూ నాలుగు కార్మిక కోడ్లను తీసుకొచ్చిందని వారు పేర్కొన్నారు. 1886 మే 1 న అమెరికా దేశం చికాగో నగరంలో సాగించిన పోరాటం ద్వారా సాధించుకున్న 8 గంటల పని దినాన్ని ప్రపంచవ్యాప్తంగా, మనదేశంలో అమలు జరుపుకుంటున్నామని తెలిపారు. కార్మిక చట్టాల మార్పు కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 8 గంటల పనిదినం బదులు 12 గంటలు లేదా 14 గంటలు పని దినాన్ని తీసుకొని రావడానికి ప్రయత్ని స్తున్నాయని తెలి పారు. మరోపక్క 78 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో అనేక పరిశ్రమలు, సంస్థలు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేసుకుంటే, వాటన్నిం టినీ గడిచిన 11 సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం మోడీ అమిత్ షాలు ప్రైవేటు వ్యక్తులకు సంస్థలకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న రైతాంగ, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను విమర్శించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధా నాలపై రానున్న కాలంలో ఏఐటియుసి నిర్వహించ నున్న పోరాటాలలో జట్లు లాగుడు బండ్ల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి పి కిషోర్, ఏఐటీయూసీ ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస రావు మాట్లా డుతూ జట్లు లాగుడుబండ్ల కార్మిక సంఘానికి అన్ని సంద ర్భాలలో అండగా ఉంటామని పేర్కొ న్నారు. సంఘ నాయకులు గొర్రెల అప్పారావు, ఎస్ సోమేశ్వ రరావు, వంగలపూడి గంగరాజు మాట్లాడారు. సంఘం అధ్యక్షులు పుప్పాల కన్నారావు 2025 జనవరి ఒకటి నుండి నేటి వరకు సంఘం నిర్వహించిన కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు. వర్తక,వాణిజ్య సంఘం వారితో జట్లు లాగుడు బండ్ల సంఘం కోశాధికారి పెచ్చేటి శ్రీనివాస్ సంఘం జమా ఖర్చు లను సర్వసభ్య సమావేశంలో చదివి వినిపించారు. సమావేశం ప్రారంభంలో ఏఐటీ యూసీ పతాకాన్ని బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరిం చారు. ఇటీవల మరణిం చిన సంఘం గౌరవ అధ్యక్షులు మారిన వెంకటరావు తదితరులకు సంతా పం తెలుపుతూ సమావేశం ఒక నిమిషం మౌనం పాటించింది. సమావేశంలో కరణం సురేష్, ఎస్ బాపూజీ, కంఠంరెడ్డి భాస్కరరావు, పెచ్చెటి నూకరాజు, ఎం మహేష్,వై. శ్రీను,జీ.దుర్గారావు పాల్గొన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-ఏలూరు: ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయ డం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను నేడు సోమవారం మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు.జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పీజీఆర్ఎస్ నిర్వహించబడుతుందన్నారు. ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీక రించింద న్నారు. ప్రజలు తమ ఫిర్యాదు లను సమీప మండల, డివిజనల్,లేదా మున్సి పల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పిం చు కోవచ్చన్నారు.ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam. ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాల ంటే, 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు.ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమ యానుకూల ంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి ఉపయోగించుకో వాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు.

గేటు కష్టాలు ఎప్పటికి తీరేనో..!

విశాలాంధ్ర-ఏలూరు : ఏలూరు నగరంలో రహ దారులపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. ముఖ్యంగా ఏలూరు పవర్ పేటలో రాజీవ్ స్నేహ వారధి అండర్ బ్రిడ్జి గత కొద్ది రోజులుగా అందుబాటులో లేకపోవడంతో... రాకపోకలు సాగించడానికి ప్రజలు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావు. రాజీవ్ స్నేహ వారధిని మరమ్మతుల నిమిత్తం ఏలూరు నగరపాలక సంస్థ అధికారులు మూసివేశారు. ఈ కారణంగా ఏలూరు వన్ టౌన్ నుంచి టూ టౌన్ లోకి రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ప్రస్తుతం ఏలూరు పవర్పేట స్టేషన్ వద్ద గేటు మాత్రమే నగర ప్రజలకు అందుబాటులో ఉంది. విజయవాడ విశాఖ మధ్య రైళ్ళు ,గూడ్స్‌ల రాకపోకల సంఖ్య ఇటీవల కాలంలో పెరిగింది. ప్రతి పావుగంటకు పవర్పేట వద్ద రైల్వే గేటును మూసి వేస్తున్నారు. దీనివల్ల పవర్ పేట గేటుకు ఇరువైపులా కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోతున్నాయి. పవర్ పేట గేటు ఇరుకుగా ఉండడం వల్ల రైలు వచ్చి వెళ్లిన తర్వాత కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి క్లియరెన్స్ కు గంటల తరబడి సమయం వృధా అవుతోంది. ఈ మార్గంలో ద్విచక్ర వాహనాలే కాదు... రైల్వే గేటు తెరిచిన తర్వాత కనీసం పాదాచారులు నడిచేందుకు కూడా వీలు ఉండటం లేదు. ఈ ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకు పోయి వాహనదారుల సమయం గంటల తరబడి రోడ్లపైనే కరిగిపోతోంది. అన్ని పనులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. మరోవైపు పాత బస్టాండ్, జూట్ మిల్ వద్ద ఫ్లైఓవర్ లపై రహదారుల రద్దీ విపరీతంగా కొనసాగుతోంది. ఏలూరు నగరాన్ని దశాబ్దాల తరబడి పట్టిపీడిస్తున్న పవర్‌పేట ట్రాఫిక్ సమస్యకు ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపాలని నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గుంతల రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు

విశాలాంధ్ర-టి.నరసాపురం: టి.నరసాపురం పంచాయతీ లోని గండిగూడెం కు ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరించా లని ఇటీవల ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదికలో గండి గూడెం ప్రజల విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ కె వెట్రీ సెల్వి సమస్యను పరిష్కరించాలని ఆదేశిం చగా ఏలూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో అధికారులు రూట్ సర్వే నిర్వహించి రోడ్డు గుంతలు పూడ్చాలని, గృహ అవసరాల విద్యుత్ వైర్లు పైకి లేపాలని, కొన్ని చోట్ల చెట్ల కొమ్మలు తొలగించాలని పలు సూచనలు చేయడంతో గ్రామస్థులు చింతల వద్ద నుండి గండిగూడెం గ్రామం వరకు గుంతలు పూడ్చారు. కార్యక్రమ ంలో నాసర్ పాషా, కొరివి శేషారావు, పింగుల మధు, కొరివి వెంకటేశ్వ రరావు, బడుగు రాఘవులు, పిన్నుబోయిన వెంకటేశ్వరరావు, నాగనబోయిన వీర నాగేశ్వరరావు, పి జయంత్ కుమారస్వామి, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ బాధిత పిల్లలకు పౌష్టికాహారం

విశాలాంధ్ర-దెందులూరు: దెందులూరు మండలం వేగవరం గ్రామంలోని హెచ్ ఐవీ బాధిత పిల్లలకు పౌష్టికాహారాన్ని ఆదివారం అందించారు. పౌష్టికాహా రాన్ని అందిస్తున్న విశ్రాంత ప్రధానోపా ధ్యాయులు గుళ్ల ప్రసాదరావు, విశ్రాంతి బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి ఏలుబడి రాములు, ప్రిజన్ కోఆర్డినేటర్ కే వినోద్ కుమార్, నిర్వాహకులు సిస్టర్ సువార్త హెచ్ఐవి బాధ్యత పిల్లలకు అందజేశారు. బాధిత పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పౌష్టికాహారంతో పాటు మందులు సకాలంలో వైద్యులు సూచించిన విధంగా తీసుకుని రోగ్యంగా ఉండాలన్నారు.

టీడీపీ నాయకుడు మృతి

విశాలాంధ్ర-ఏలూరు : టీడీపీ సీనియర్ నాయకులు మతంగూడెంకు చెందిన నందేటి వెంకటేశ్వరరావు(73) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఈయన మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు విక్రమ్ కిషోర్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు రాయంకుల చక్రధర రావు, ఏలూరు 44డివిజన్ కార్పొరేటర్ చౌటపల్లి శ్రీనివాస్ పార్థివదేహానికి నివాళు లర్పించారు. మృత్తిని వెంకటేశ్వరరావు కుమారుడు మురళి మతంగూడెం సహకార సంఘ డైరెక్టర్ గా పనిచేస్తున్నారు.

ఫుట్ పెట్రోలింగ్

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : మండల కేంద్రంలో ఎస్సై వి. క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ప్రధాన రహదారి, బస్టాండ్ పరిసరాల్లో పాదయాత్ర చేస్తూ ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో శాంతి భద్రతల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పోలీసులు తెలిపారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు తెలియజేయా లన్నారు. ఫుట్ పెట్రోలింగ్ సందర్భంగా ప్రధాన వీధిలో ట్రాఫిక్ స్థితిగతులు కూడా పరిశీలించారు. చిన్నపాటి వాహనాల నిలుపుదల, రోడ్డుమీద వ్యాపారుల ఆక్రమణలపై సూచనలు ఇచ్చారు. రాత్రి వేళల్లో కూడా గస్తీ బలపరచి గ్రామంలో నేరాలకు తావులేకుండా చర్యలు కొనసాగిస్తామని ఎస్సై స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్.ఆర్.కె.ఆర్ లో గూగుల్ ఏఐ వర్కు షాప్

విశాలాంధ్ర -భీమవరం: ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఐ టి విభాగం ఆధ్వర్యంలో ఎడ్యూస్కిల్స్, గూగుల్ ఫర్ డెవలపర్స్ సహకారంతో గూగుల్ ఏఐ-ఎంఎల్ పై మూడు రోజుల టెక్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.మురళీకృష్ణంరాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ ఆదివారం విడుదల చేశారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు, కళాశాల ఉపాధ్యక్షులు ఎస్.వి.రంగరాజు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ ప్రస్తుత సాంకేతిక రంగంలో ప్రధాన భూమిక పోషిస్తున్నాయని ఈ రంగంలో గూగుల్ ప్రముఖ పాత్ర పోషిస్తున్న సంస్థగా నిలుస్తుందని తెలిపారు. ఈ టెక్ క్యాంప్ ద్వారా విద్యార్థులు మెషిన్ లెర్ని ంగ్, ఇమేజ్ ప్రాసెసింగ్, ఆబ్జెక్ట్ డిటెక్షన్, ప్యాటర్న్ రికగ్నిషన్ వంటి ఆధునిక అనువర్తనాలపై నైపుణ్యాన్ని సంపాదించగలరని పేర్కొన్నారు. ఐటీ హెచ్ఒడి డాక్టర్ పి.రవి కిరణ్ వర్మ, ప్రొఫెసర్ ఎస్.ఎస్.లక్ష్మి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయం ఉద్యోగి సస్పెన్షన్

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం సీని యర్ అసిస్టెంట్ ఎం మణిదివ్య సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు కలెక్టర్ వెట్రిసెల్వి ఈనెల 11న సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. కొయ్యలగూడెం మండలంలో ఆర్ఐగా పనిచేసిన సమయంలో మనిదివ్య పరంపూడి గ్రామానికి చెందిన కమల అనేవారికి జారీచేసిన కుటుంబ ధ్రువపత్రం విషయంలో అవకతవకులకు పాల్పద్దారు. దీనిపై బాధితుల ఫిర్యాదుపై ఆర్డీఓ ఎంవి రమణ ఇటీవల ప్రాథమిక విచారణ నిర్వహించారు. ధ్రువ పత్రం జారీ విషయంలో అవతతవకలకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో మణిదివ్య పై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు ఆర్డీఓ ఎంవి రమణ తెలిపారు. మణి దివ్య తో పాటు ధ్రువపత్రం జారీ విషయంలో అవకతకల్లో ప్రమేయం ఉన్న పరంపూడి వీఆర్వో బట్టు వెంకటేశ్వరావును సైతం సస్పెండ్ చేశారు.

పిల్లలకు నిత్యావసరాలు..స్వెటర్స్ పంపిణీ



విశాలాంధ్ర-పాలకొల్లు: పాలకొల్లు ఎస్.డి.పి లైఫ్ సేవర్స్ బ్లడ్ అండ్ ఫుడ్ సర్వీస్ గ్రూప్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈరోజు రాచెల్ శాస్త్రి చిల్డ్రన్ హోమ్స్ లో ఉంటున్న అనాథ పిల్లలకు, పేద పిల్లలకు రూ. 25 వేల రూపాయల ఖర్చుతో 45 మంది స్వెటర్లు, ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఎస్.డి.పి లైఫ్ సేవర్స్ బ్లడ్, ఫుడ్ సర్వీస్ గ్రూప్ వ్యవస్థాపక అధ్యక్షులు తోట దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ చలికాలంలో ఈ పేద విద్యార్థులు చలికి ఇబ్బంది పడు తున్న విషయం తెలుసుకుని దాతల సహకారంతో విద్యా ర్థులకు స్వెటర్లు ఇవ్వ డం సంతోషం అనిపించిందన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మానవతా వాది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాయపూడి భవాని ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. జై భీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గెద్దం సునీల్ గవాస్కర్ , తానింకి రాజా, వరద చింటూ, తదితరులు పాల్గొన్నారు.

పీపీపీ విధానాన్ని రద్దు చేయాలి

ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-ఏలూరు: పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని, జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ప్రభుత్వ వసతి గృహాల సమస్యలను తక్షణమే అధికా రులు పరిష్కరించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక సీపీఐ ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనము నందు ఏఐఎస్ఎఫ్, ఏలూరు జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతి థిగా పాల్గొన్న మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ వాళ్లకి దారా దత్తం చేసేందుకు, పీపీపీ అనే పేరుతో పేద మధ్య తరగతి విద్యార్థులు పొట్ట కొట్టేందుకు జీఓ.నెంబర్ 107,108, తీసుకువచ్చి విద్యను దూరం చేస్తున్నారని విమర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేట్ వాళ్లకు అమ్మేస్తే, ప్రజా సంఘాలను కలుపుకొని పోరాటానికి శ్రీకారం చుడతామని తెలిపారు.పేద విద్యార్థులు చదవాలంటే ఏలూరు జిల్లాలో ప్రభుత్వ వసతగృహాలు లేకపోవడంతో విద్యార్థులు విద్యను మధ్యలో ఆపేస్తున్నారని, తక్షణమే పేద విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలు ఏర్పాటుచేసి పూర్తి మౌలికసదుపాయాలు కల్పించాలన్నారు. ఏఐఎస్ఎఫ్, ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కాలర్షిప్ బకాయిలు రూ. 6400 కోట్లు విడుదల చేయాలని, ఏలూరులో ఉన్న ప్రభుత్వ కోటదిబ్బ డిగ్రీకళాశాలకు శాశ్వతమైన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి తమ విద్యార్థుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కోరారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పోరాటాల ద్వారా ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

జీవీఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-చింతలపూడి రూరల్: ఆరోగ్యమే మహా భాగ్యం అని జివిఆర్ ట్రస్ట్ ఆరోగ్య సేవలో అభినంద నీయమని కేరళ మాజీ డిజిపి విజయనంద్ కొనియాడారు. ఆదివారం చింతలపూడి మండలం శివపురం గ్రామంలో పిఫోర్ కార్యక్రమంలో భాగంగా జిల్లా లోనే మొట్టమొదటిసారిగా జివిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడ మణిపాల్ ఆసుపత్రి సిబ్బందిచే మారుమూల గ్రామంలో మెడికల్ ఉచిత క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు మొదట ప్రభుత్వాన్ని ఇస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ తరువాత ఆరోగ్యం కోసం ఉన్న ఇన్సూరెన్స్ పథకాలను తీసుకోవడం ద్వారా మారుతున్న పరిస్థితుల్లో పెరుగుతున్న ఖర్చులు నేపథ్యంలో ఆరోగ్యానికి మంచి భరోసా ఉంటుందని ఆయన సూచన చేసారు. ఆంధ్ర బ్యాంక్ మాజీ డీజిఎం రమేష్ మాట్లాడుతూ ఆరోగ్య ప్రాముఖ్యత ట్రస్ట్ సేవలను కొనియాడారు.నిష్ణాతులైన వైద్య బృందంతో సేవలు నిష్ణాతులైన 10 విభాగాల నుండి వందలాది మందికి సేవలు అందించారు. కార్యక్రమ ంలో జివిఆర్ ట్రస్ట్ చైర్మన్ తెలుగు రైతు ఏలూరు జిల్లా అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ చింతలపూడి మండల అధ్యక్షులు చింతం విష్ణు, లింగగూడెం మాజీ సర్పంచ్ కె పాపారావు, చింతలపూడి మాజీ సర్పంచ్ ధర్మరాజు, అధ్యక్షులు తాటి అప్పారావు, శేషగిరి, ఆది, జగన్, అప్పన్న, దొర, శివపురం, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కలపాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వంద మందికి కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-గణపవరం: గణప వరం మండలం మొయ్యేరు ప్రాథ మిక వ్యవసాయ పరపతి సంఘం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 100 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మం దులు అందజేసినట్లు సొసైటీ చైర్పర్సన్ కానుమిల్లి వెంకటేశ్వరరావు (చంటి) తెలిపారు. సొసైటీ బిల్డింగ్ లో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని గణపవరం మీనాక్షి ఆసుపత్రుకి పంపినట్లు తెలిపారు. ఈ వైద్య పరీక్షలు గణపవరం మీనాక్షి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు డాక్టర్ కె హరినాథ్ రెడ్డి వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో మేడిచర్ల దుర్గా శ్రీనివాసరావు జనసేన గ్రామ అధ్యక్షుడు కొల్లేపల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ ఇంటూరి మోహన్, సొసైటీ డైరెక్టర్లు గంటా రామ కృష్ణ, గుత్తులు వెంకటేశ్వరరావు సొసైటీ మాజీ అధ్యక్షులు, ఇంటూరి పాపా రావు చౌదరి , గొడవర్తి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను జయప్రదం చేయాలి

విద్యుత్ శాఖ ఎస్ఇ పులి ఉషారాణి

విశాలాంధ్ర -భీమవరం: ఈ నెల 20 వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను ప్రజలంతా జయప్రదం చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఇ పులి ఉషారాణి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ వారోత్సవాల్లో భాగంగా ఇంధన పొదుపుపై ప్రభుత్వ కార్యాల యాల్లో పోస్టర్లు అతికించడం, ప్రధాన కూడలిలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయడం, ప్రజలకు కరపత్రాలు పంచి పెట్టడం జరుగుతుందన్నారు. విద్యుత్ ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజల భాగ స్వామ్యంతో విద్యుత్ పొదుపుపై అవగాహన ర్యాలీ భీమవరంలో నిర్వహిస్తామని, జిల్లా వ్యాప్తంగా విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తామ న్నారు. విద్యార్థులకు ఇంధన సంరక్షణ అవశ్యకత, నూతన ఇంధన సామర్థ్య సాంకేతికతలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఎస్ఇ తెలిపారు. రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు మరియు ఆక్వా రైతుల సంఘాల భాగస్వా మ్యంతో 'డిమాండ్ సైడ్ మేనేజ్మెంట్' పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సమర్థ ఇంధన వినియోగానికి ఉత్తమ పద్ధతులు అవలంబించేలా రైతులను ప్రోత్సహించడం జరుగుతుంద న్నారు. జన విజ్ఞాన వేదిక కార్యకర్తలతో ప్రదర్శన ఏర్పాటు చేయడం జరుగుతుందని, వారోత్సవాల్లో చివరి రోజున విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలైన వారికి బహుమతులు అందచేస్తామన్నారు.

ఫ్రెండ్లీ ఫ్యాషన్స్ ప్రారంభం

విశాలాంధ్ర-కొవ్వూరు: కొవ్వూరు మెయిన్ రోడ్‌లో ఫ్రెండ్లీ ఫ్యాషన్స్ రెడీమేడ్ షోరూంనురాష్ట్ర టీడీపీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని సూర్య భాస్కర రామ్మోహన్(చిన్ని) ప్రారంభించారు, షోరూం నిర్వాహకులు చెక్క సూర్య గౌతమ్ నాగమణి దంపతుల ఆధ్వర్యంలో సరికొత్త రెడీమేడ్ దుస్తులతో షో రూమ్ ఏర్పాటు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గంద్రోతుఅంజలీదేవి పూజా కార్యక్రమాలు ప్రారంభించగా, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దుల సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో కాకి అనిల్ సూర్య, కంకటాల రాంబాబు, చెక్క రాకేష్, గంద్రోతు శివ, జల్లూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తూర్పుగోదావరి జిల్లా

ఆలయానికి విరాళం అందజేత

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి దేవరపల్లి గ్రామా నికి చెందిన చిరవూరి సత్యనారాయణ ముత్యాల బేబి దంపతులు 25 వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఆలయంలో జరిగిన కార్యక్ర మంలో విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసరావుకు అందజేశారు. చిరవూరి సత్యనారాయణ ముత్యాల బేబీ దంపతులు మాట్లాడుతూ తాము ఆలయానికి రూ.25 వేల రూపాయలు విరాళాన్ని అందజేస్తామని ప్రకటించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు కొండపల్లి సత్యనారాయణ కుందుల అన్నవరం చిట్టు ప్రసాద్ కరుటూరి బాలాజీ స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

బిందు సేద్యం ద్వారా రైతులకు అధిక లాభం

- పొగాకు, మొక్కజొన్న పంటలలో పెరిగిన బిందు సేద్యం
- బిందు సేద్యం పై రాష్ట్ర ప్రభుత్వం రాయితీ

విశాలాంధ్ర - సీతానగరం: రైతు సాగు చేసే పంటలలో బిందు సేద్యం పద్ధతి వాడడం ద్వారా రైతులకు వివిధ రకాల పెట్టుబడులు తగ్గడంతో పాటు అధిక లాభాలను పొందవచ్చు అని హార్టికల్చర్ అధికారిని పి రీని అన్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో రైతులు బిందు సేద్యం వాడకం గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది బాగా పెరిగింది. మొక్కజొన్న పొగాకు పంటలలో రైతులు అధునాతన పద్ధతి అయిన బిందు సేద్యం వాడకం ప్రభుత్వ ప్రోత్సాహాలతో అందించడంతో రైతులు ఈ పద్ధతిని అవలంబించడం ప్రారంభించారు. పొగాకు పంటలో సైతం రైతులు పద్ధతిని ప్రారంభించి సాగునీరుతో పాటు కావలసిన పోషకాలను వీటి ద్వారా అందిస్తున్నారు. ఈ సూక్ష్మ సేద్య సాగులో మంచి ఫలితాలు వస్తున్నాయి. డ్రిప్ కింద కూరగాయల, పండ్ల తోటలు వివిధ పంటల సాగు చేశారు. దిగుబడులు గణనీయంగా పెరిగాయి. రైతులకు నికరాదాయం లభించింది. 2025 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి కొత్త సబ్సిడీలు అమల్లోకి వచ్చాయి. ఐదు ఎకరాల లోపు రైతులకు 90 శాతం, 5 పైన పది లోపు ఎకరాల ఉన్న రైతులకు 70 శాతం, 10 ఎకరాలు దాటిన రైతులకు 50 శాతం, ఎస్సీ, ఎస్టీ రైతులు 100 శాతం సబ్సిడీగా అందించనున్నారు. స్ప్రింక్లర్లకు రైతుకు 50 శాతం రాయితీ లభిస్తుంది దీనిపై హార్టికల్చర్ అధికారిని రీని విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ పంటల్లో బిందు సేద్యం వాడకం వల్ల ముఖ్యంగా కలుపును నివారణతో పాటు పంటలకు సూక్ష్మ పోషకాలు నేరుగా మొక్కలకు అందించవచ్చు అని అన్నారు. మన జిల్లాల్లో టార్గెట్ 3800 హెక్టార్లు ఇవ్వగా ఇప్పటివరకూ 1920 హెక్టర్లు పూర్తి అయ్యాయని అన్నారం దీనిలో భాగంగా సీతానగరం మండలంలో 27 హెక్టార్లలో రైతులు బిందు సేద్యం చేస్తున్నారు అని అన్నారు. రైతులు బిందు సేద్యం ద్వారా ఖర్చులను తగ్గించుకొని అధిక దిగుబడులు పొందాలని సూచించారు.

ఆంధ్ర నాట్యం పోటీల్లో
అభి, కిరణ్మయిలకు ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-రాజమహేంద్ర వరం: విజయవాడ స్వర నర్తన సంస్థ వారి ఆధ్వ ర్యంలో ఏపీ స్టేట్ క్రియేటి విటి అండ్ కల్చర్ కమిషన్, ఆంధ్ర నాట్య సంగమమ్ సంయుక్త సారధ్యంగా నిర్వహించిన కూచి పూడి పోటీల్లో శ్రీ శివసాయి కూచిపూడి కళా క్షేత్రం నిర్వకురాలు శ్రీమతి తణుకు సాయి మాదవి విద్యార్థులు అభి, కిరణ్మయి,తేజా, హాస్య, ఐశ్వర్యలు పాల్గొని ద్వితీయ స్థానాన్ని గెలుచుకున్నారు. ఎందరో ప్రసిద్ధి చెందిన కూచిపూడి నృత్యకారిణిలు పాల్గొన్న ఈ పోటీల్లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసు కున్న సాయి మాదవి విద్యార్థిణులు అభి, కిరణ్మయి, తేజ, హాస్య, ఐశ్వర్య లను పలువురు గురువులు అభినందిం చారు. కూచిపూడి పితామహులు చంద్రశేఖర్ మాష్టారు , పద్మ మోహన్ మేడమ్ వార్లు అభిని ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వదించారు. శ్రీ శివ సాయి కూచిపూడి కళా క్షేత్రం విద్యార్థులకు మంచి భవిష్యత్ వుందని కితాబులిచ్చారు. ఈ పోటీల్లో వారి ప్రతిభను చాటుకున్న అభి, కిరణ్మయి, తేజ, హాస్య, ఐశ్వర్య లను సాహితీ నగరం రాజమండ్రి కి ఎనలేని కీర్తిని దక్కించారాని , పవిత్ర హిందూ ధర్మములలకు ఈ చిరంజీవులు మార్గదర్శకులుగా నిలుస్తారని హిందూ ధర్మ రక్షణ సమితి నిర్వహికులు వారి ప్రతిభను కొనియాడారు.

బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు నర్సరీ సందర్శన

విశాలాంధ్ర - కడియం : కడియం నర్సరీలు జీవన పాఠశాలల వంటివని, ఇక్కడ ప్రతి మొక్క జీవన సందేశాన్ని అందిస్తుందని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. చాగంటి వారి శిష్యుడు మల్లు విష్ణు ఆహ్వానం మేరకు ఆదివారం ఆయన కడియం మండలం, కడియపులంక గ్రామానికి విచ్చేశారు. విష్ణు కుటుంబ సభ్యులతో ముచ్చటించిన అనంతరం స్థానిక శివాంజనేయ నర్సరీ సందర్శించారు. నర్సరీ అధినేత మల్లు పోలరాజు ఆయనకు ఘన స్వాగతం పలికారు. నర్సరీలోని వివిధ రకాల అలంకార మొక్కలు, ఔషధ మొక్కలు, అరుదైన జాతి వృక్షాలను చాగంటి పరిశీలి ంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రకృతి మానవాళికి సహనం సేవాభావం నేర్పుతుందని, ప్రకృతిలో పరమాత్మ నివసిస్తాడని అన్నారు. మొక్కల సంరక్షణ కూడా యజ్ఞంతో సమానమని, మొక్కలను ఎంతో నేర్పుతో పెంచుతున్న కడియం నర్సరీ రైతులు నిజంగా అభినందనీయు లని, రైతుల కృషి వల్లే కడియం నర్సరీలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయని కొనియాడారు. కార్యక్రమంలో కడియం ఎంపిపి వెలుగు బంటి ప్రసాద్, రచయిత దేవవరపు నీలకంఠరావు, నర్సరీ సంఘం డైరెక్టర్ మల్లు శివ, నర్సరీ నిర్వాహకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



విశాలాంధ్ర గోపాలపురం : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని ఏపీ ఎన్జీవో గోపాలపురం యూనిట్ నూతన అధ్యక్షులు జోదాలవెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణము నందు గోపాలపురం యూనిట్ ఎన్నికలు జరిగాయి. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా జోదాల వెంకటేశ్వరరావు, సెక్రటరీగా పి పాపారావు, సహాధ్యక్షులుగా డి .మమ్మీ, ఉపాధ్యక్షులుగా వీర్రాజు, వెంకటేశ్వర బాబు, జే తిరుపతిరావు మరియు జాయింట్ సెక్రెటరీలుగా జి. ఆశవల్లి, తారక రమేష్, శ్రీనివాస ప్రసాద్, ట్రెజరర్ గా నరసింహ రాజు, ఈసీ మెంబర్లుగా సురేఖ, సుజన ప్రియ, వెంకటేశ్వరరావు, ఎస్వి సత్యనారా యణ, ప్రసన్న కుమార్‌లు ఎన్నిక అయ్యారు. ఎన్నికల అధికారిగా సేవా ప్రవీణ్ కుమార్ వ్యవహరించగా. ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా అర్హత కమిటీ చైర్మన్ మీసాల మాధవరావు, కన్వీనర్ అనిల్ కుమార్, జిల్లా సభ్యులు వెంకటరమణ, దేవరపల్లి తాళ్లపూడి గోపాలపురం మండలాల ఉద్యోగస్తులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడు జోదాల వెంకట మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్క రించాలి అని , 1 వ తేదీ జీతం, డి ఏ లను విడుదల చేయాలని పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి త్వరితంగా పిఆర్సి అందించాలని, ఉద్యోగులకు అదేరోజు అన్ని బెనిఫిట్స్‌ను అందించాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఏపీ ఎన్జీ జీవో సభ్యులందరూ పాల్గొన్నారు.

సౌరశక్తితో విద్యుత్ ఆదా

- టాటా సోలార్ వ్యాపార కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల

విశాలాంధ్ర-రాజానగరం : సౌరశక్తితో విద్యుత్ ఆదా చేసుకోవడంతో పాటు పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుందని నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామ కృష్ణ అన్నారు.మండలంలోని హౌసింగ్ బోర్డు నందు గ్రామానికి చెందిన టీడీపీ అధ్యక్షులు రాయుడు శ్రీను నూతనంగా ఏర్పాటు చేసిన టాటా సౌరశక్తి (సోలార్) వ్యాపార కార్యాల యాన్ని ఎమ్మెల్యే బత్తుల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యరశ్మిని ఉపయోగించి సోలార్ ప్యానెల్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తినీ చేసుకొనే ఈ విధానం పై ప్రజలు దృష్టి సారించాలని కోరారు.ప్రభుత్వం నుండి సబ్సిడీలు కూడా అందుబాటులో ఉన్నాయనీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.దీనిలో భాగంగా నూతన డీలర్ రాయుడు శ్రీనుకి శు భాకాంక్షలు చెప్పారు. డీలర్ రాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సౌరశక్తి నుండి ఉత్పత్తియైన విద్యుత్‌ను బల్బులు, ఫ్యాన్లు, టీవీ వంటి గృహోపకరణాలకు నేరుగా ఉపయోగించుకోవచ్చన్నారు. ఈ విధానంతో విద్యుత్ బిల్లులు గణనీయంగా తగ్గడంతో పాటు దీర్ఘకాలంలో సంస్థాపన ఖర్చును భర్తీ చేస్తాయన్నారు. కాలుష్య కారకాలను విడుదల చేయడం తగ్గి,కర్బన పాదముద్రను తగ్గిస్తుందన్నారు. సోలార్ వినియోగదా రులకు దాదాపు 78 వేలు వరకు సబ్సిడీ ఇస్తున్నా మని, ఈ అవకాశం ఆఫర్ ఉన్నత వరకు మాత్రమే నని స్పష్టం చేశారు. కొవిడ్ విజృంభణ సమయంలో టాటా సంస్థ దేశానికి అందించిన సేవలు తమ హృదయాన్ని కట్టిపడేశాయని,అందుకే టాటా ఉత్పాదన కి సంబంధించిన సోలార్ పరికరాలు డీలర్ షిప్ తాము తీసుకున్నామన్నారు. తమ సంస్థ అంది ంచే సబ్సిడీలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడియం రైల్వే బోర్డు అడ్వైజరీ సభ్యులు బొమ్ముల సతీష్,టీడీపీ నాయకులు కిషోర్,ఎన్డీఏ కూటమి నాయకులు,టాటా సోలార్ సంస్థ ప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజ నిర్మాణమే లక్ష్యంగా సంసద్ ఖేల్: ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర-అనపర్తి : ఆరోగ్య సమాజమ నిర్మాణమే లక్ష్యంగా సంసద్ ఖేల్ మహోత్సవ లక్ష్యమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న " సంసద్ ఖేల్ మహోత్సవ-2025" కార్యక్రమానికి సంబం ధించి మండల స్థాయిలో నిర్వహించనున్న క్రీడా పోటీలపై అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాలుగు మండలా లకు చెందిన ఎంపీడీవోలు, పీడీలు, పీఈటీలూ, పాఠశాల హెచ్ఎంలు, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం చేకూర్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. 15 ఏళ్ల లోపు, 21 ఏళ్ల లోపు యువతతో పాటు 45%-%50 ఏళ్ల వయస్సు గల పెద్దలు, వికలాంగుల కోసం ప్రత్యేకంగా క్రీడా పోటీలను నిర్వహిం చడం ద్వారా క్రీడల పట్ల ఆసక్తిని పెంపొం దించి, శారీరక శ్రమను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గాల్లో మొదటిగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందులోభాగంగారాజమహేంద్రవరం పార్లమెంటు పరిధిలోని అనపర్తి నియోజకవర్గంలో ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 16, 17తేదీల్లో అనపర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించను న్నట్లు చెప్పారు. ప్రజాప్రతి నిధులు, అధికారులు, పాఠశాల హెచ్ఎంసీలు పాల్గొనే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. అలాగే అదే తేదీల్లో జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేయ నున్నట్లు తెలిపారు. యువతతో పాటు పెద్దల్లోనూ శారీరక శ్రమ పెరగడం ద్వారా జీవనశైలి వ్యాధులను తగ్గించ వచ్చని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం 16వ తేదీన అధికారి కంగా ప్రారంభమవుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదం డ్రులకు ఆయన ముఖ్య విజ్ఞప్తి చేశారు. ర్యాంకులు, మార్కులకే పరిమితమయ్యే విద్య కాకుండా, ఆరోగ్యాన్ని ప్రాతిపదికగా చేసుకున్న విద్య ఉండాలని, మానసిక ఎదుగుదలకు దోహదపడే విధంగా పిల్లలను తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం అనపర్తి శ్రీ రామారెడ్డి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో కోరుకొండ, రంగంపేట మండలాల పురుష ఉపాధ్యాయుల క్రికెట్ టీం ల కు టాస్ వేసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమ ంలో ఏఎంసీ చైర్మన్ జుత్తుకు సూర్యకుమారి, అనపర్తి పాలమూరు, పులవర్త సొసైటీ ప్రెసిడెంట్లు కొవ్వూరి శ్రీనివాస్ రెడ్డి, సత్తి సత్యనారాయణ రెడ్డి, జాస్తి రామచంద్రరావు, ఈస్టర్న్ డెల్టా వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సిరిస్సపల్లి నాగేశ్వరరావు, అనపర్తి ఎండిఓ మండ రామకృష్ణారెడ్డి, అధికారులు, నియోజకవర్గ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కడియం : రాష్ట్రంలోనే వినూత్నంగా కడియంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తామని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు అన్నారు. ఈనెల 21వ తేదీన జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గిరజాల బాబు మిత్రమండలి సభ్యులు వారంరోజులు పాటు అభాగ్యులకు సహాయం చేస్తూ పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా వైసిపి నాయకుడు, మిత్రమండలి సభ్యుడు అయిన పున్నమిరాజు వీర్రాజు ఏర్పాటు చేసిన దుప్పట్లు మరియు భోజనం ప్యాకెట్లను ధవళేశ్వరం, స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ లోని వృద్ధులకు అందజేశారు. చలికాలంలో వృద్ధులకు ఉపయోగపడే విధంగా దుప్పట్లు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. జగన్ పుట్టినరోజు అంటే పేద ప్రజలకు పండుగ రోజు లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాత పున్నమిరాజు వీర్రాజు, సర్కార్ బాషా, ముద్దాల అను, హమీద్, షట్టర్ భాష, కోసూరి సూరిబాబు, తోరాటి గోపి, బత్తిన శ్రీధర్, రాయపాటి శ్రీను, అడ్డూరి సన్నీ తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగా

విశాలాంధ్ర-పెదవేగి: పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా పేరు రాష్ట్రంలో, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ములక్కాయపాడు గ్రామంలో స్థానిక గ్రామస్తులు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని ఆదివారం ఉదయం స్థానిక కూటమి నాయకులు, గ్రామస్థులతో కలిసి చింతమనేని ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆఖరి వరకు పోరాటం చేసి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ఈనాటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వంగవీటి మోహన్ రంగా పేరు ఈ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని,వారి ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పెదవేగి మండల అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్,పెదవేగి సొసైటీ అధ్యక్షులు తాతా సత్యనారాయణ ,ఎంపీటీసీ కొట్టు నరేష్,ముప్పాల నాగేశ్వర రావు, పెన్మెత్స జయప్రకాష్ నారాయణ, సుగసాని గంగాధర రావు (గంగయ్య) సహా పలువురు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మానవ జీవితంలో యోగ ఒక భాగం అవ్వాలి

విశాలాంధ్ర -పాలకోడేరు: భీమవరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పెన్నాడ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం చివరి రోజున యోగ మెడిటేషన్ వల్ల జరిగే ఉపయోగాలు గురించి హార్ట్ ఫుల్ నెస్ పశ్చిమ గోదావరి కోఆర్డినేటర్ స్వామి వాలంటీర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవితంలో యోగ ఒక భాగం అవ్వాలని, తద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపడానికి యోగ దోహదపడుతుందన్నారు. అనంతరం వాలంటీర్లు గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పర్తి సురేశ్ మాట్లాడుతూ ఇటువంటి క్యాంపులు ఉపయోగించుకుని విద్యార్థులు తమ యొక్క సేవాగుణంతో తోటి వారికి ఉపయోగ పడాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఏ బి ఎస్ ఆర్ మనోహర్, డీన్ డాక్టర్ కురెళ్ళ భాస్కరరావు, వైస్ ప్రిన్సిపల్ ఎస్ మురళీకృష్ణ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ముగిసిన ప్రత్యేక సేవా శిబిరం

విశాలాంధ్ర-భీమవరం: సమాజ సేవలో విద్యార్థులు చురుకుగా పాల్గొ నడం దేశాభివృద్ధికి అవసరమని గొల్లవానితిప్ప సర్పంచ్ చిల్లే వెంక టేశ్వర్లు, ఉప సర్పంచ్ గరికిపాటి సురేష్, ఎంపీటీసీ తాతపూడి రాంబాబు అన్నారు. డిఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ విభాగం గొల్లవానితిప్పలో గత వారం రోజులుగా నిర్వహి స్తున్న ప్రత్యేక సేవా శిబిరం ఆదివారం ముగిసింది. విద్యార్థులు తమ గ్రామంలో వారం రోజులు నిర్వహించిన సేవా కార్యక్రమాలు గ్రామ స్థుల్లో స్ఫూర్తి నింపాయని హర్షం వెలిబుచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.అంజాన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న సమస్యలపై అవగాహన పెంచుకోవ డానికి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు.

జేసీఐ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర -భీమవరంటౌన్: జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ) పట్టణ నూతన కార్యవర్గాన్ని ఆదివారం భీమవరం ఎస్టీ పంక్షన్ హాల్లో నిర్వహించారు. ప్రెసిడెంట్ గా కానూరి విజయ్ కుమార్, సెక్రటరీ పవన్ విహారి, ట్రెజరర్ కే నాగ శేఖర్ లు ఎన్నికయ్యారు. వారిచే జెసిఐ ఇంటర్నేషనల్ కమిషన్ చైర్మన్ డా ఎన్ బి హర్షవర్ధన్ రెడ్డి, జోన్ డైరెక్టర్ పెరిచర్ల కృష్ణంరాజు లు నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ తరానికి అవకాశాలు సృష్టించేలా వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజానికి మంచి చేయడమే వ్యాపారమని, మనసులో అనుకున్నది అమలు చేయడం నేర్చుకోవాలన్నారు. జెసిఐ ఇండియా జోన్ ప్రెసిడెంట్ కే ప్రమోద్ కుమార్, పాస్ట్ జోన్ ప్రెసిడెంట్ వి రాహుల్ మాట్లా డుతూ విజయం సాధించాలంటే ఆలోచనే ముఖ్యమని, ఇతరులకన్నా భిన్నంగా ఆలోచించడం నేర్చుకోవాలన్నారు. ఇండియా వారీగా సుమారు 90 వేల మంది జేసిఐ మెంబెర్స్ గా ఉన్నారన్నారు. జోన్ డైరెక్టర్ పెరిచర్ల కృష్ణంరాజు మాట్లాడుతూ గత 5 ఏళ్లుగా భీమవరంలోని యువతకు నాయకత్వ లక్షణాలపై శిక్షణ అందిస్తున్నామని, 2026 లో కూడా మరెన్ని శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామ న్నారు. అనంతరం మహిళల ఉన్నత విద్యకు పట్టణ చెందిన రాజేష్ అగర్వాల్ కుటుంబ సభ్యులు రూ లక్ష విరాళాన్ని జెసిఐ కు అందించారు. ఈ విరా ళాన్ని మహిళల విద్యకు ఉపయోగిస్తామని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో జేసిఐ సభ్యులు వరుణ్ కుమార్, కెవిఎస్ రవికుమార్, కే వంశీ, పి రామ్మో హన్ రావు, మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై అర్జీలు స్వీకరణ

సమస్యలను వినతుల రూపంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకి అందజేసిన ప్రజలు

విశాలాంధ్ర కోరుకొండ : ప్రజా సేవే ముఖ్యంగా ప్రజలతో మమేకమై రోడ్, డ్రైనేజీలు, విద్యుత్తు, త్రాగునీరు, సాగునీరు సమస్యలను తెలుసు కున్న ఎమ్మెల్యే బత్తులశుక్రవారం ఉదయం 11 గంటల నుండి రాజా నగరం నియోజకవర్గం కోరుకొండ మండలం కణుపూరు గ్రామంలో రాజానగరం శాసనసభ్యులు "బత్తుల బలరామకృష్ణ" ఆధ్వర్యంలో జనవాణి - ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే గారికి సమర్పించారు. ఇళ్ళ స్థలాలు, కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, వీధి దీపాలు, రోడ్లు, సాగునీరు, తాగునీరు వంటి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి తో పనిచేస్తోందని రాజానగరం శాసనసభ్యులు "బత్తుల బలరామకృష్ణ" తెలిపారు. పి4 లో ఎలాంటి ఆధారం లేని వారిని గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించాల్సి ఉంటుందని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడపా శ్రీనివాస్, జనసేన మండల అధ్యక్షులు అడ్డాల శ్రీను, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మొక్క దేవికా రాంబాబు, జనసేన నాయకులు కర్రీ దొరబాబు, ఎంపీడీవో బి అశోక్ కుమార్, గ్రామ సర్పంచ్ కరణం రమణ మారిశెట్టి రమణ తదితర అధికారులు సచివాలయం సిబ్బంది ఎన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు

జనసేనలో చేరికలు

విశాలాంధ్ర-నరసాపురం : నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. మొగ ల్తూరు మండలం వార తిప్ప గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పెదసింగ్ శ్రీను ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు వైసిపికి గుడ్ బై చెప్పి జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానం పలి కారు. ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సంఘ అధ్యక్షులు మైలా.వసంతరావు, మొగల్తూరు సొసైటీ అధ్యక్షులు నిప్పులేటి తారక రామారావు, కొల్లాటి. బాబురావు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, ఏంసీ వైస్ చైర్మన్ గంగాధర్, దొంగ స్వామి, దొంగ శీను తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ అంబులెన్స్ చోదకుడు మృతి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: చికిత్స పొందుతూ ఓవ్యక్తి మృతి చెం దాడు. పోలీసుల కథనం ప్రకారం టీ నర్సాపురం మండలం బొర్రం పాలెం గ్రామానికి చెందిన పంపవరపు శివ (32) అంబులెన్స్ చోదకుడి గా జంగారెడ్డిగూడెంలో పనిచేస్తున్నారు. అతనికి భార్య ఓ కుమారుడు ఉన్నారు. గత కొంతకాలంగా శివ అప్పుల బాధతో ఇబ్బంది పడుతు న్నారు. దీంతో మనస్థాపానికి గురైన శివ ఈనెల 6న ఆసుపత్రుల శు భ్రానికి వినియోగించే ద్రావణాన్ని తాగి ఆత్మహత్యకు యత్నించారు. గమనించిన స్థానికులు అతన్ని జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరంలోని ఓప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా శివ చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనిపై హెచ్ సి ఉమామహేశ్వరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత కట్టెలు అందజేత

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో కైలాస భూమికి (స్మశాన వాటిక) రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ నాలుగు ట్రక్కులు కట్టెలు సుమారు లక్ష రూపా యలు విలువచేసే కట్టెలు ఉచితంగా అందించారు. గత నాలుగు సంవత్సరాల నుండి దహన సంస్కారాలకు కట్టెలు అందిస్తున్నారు. వివిధ గ్రామాల వారు కూడా పార్థివ దేహాల దహన కార్యక్రమాలు నిమిత్తం కూడా కట్టెలు తీసుకుని వెళుతున్నారు.

క్రీడలు మానసిక ఆరోగ్యానికి దోహదపడతాయి



విశాలాంధ్ర-వీరవాసరం : క్రీడలు మానసిక ఆరోగ్యానికి దోహద పడతా యని, ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత కలుగుతుందని జిల్లా విద్యా శాఖాధికారి నారాయణ అన్నారు. స్థానిక ఎంఆర్కె జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా ఆవరణలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్ 17 బాల బాలికల పోటీలు దిగ్విజయంగా ముగిశాయని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు పిఎస్ఎన్ మల్లేశ్వరరావు, దాసరి సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమన్నారు. మరో అతిథి జడ్పిటిసి గుండా జయప్రకాష్ నాయుడు మాట్లాడుతూ శారీరక, మానసిక దృఢత్వానికి, ఆరోగ్యానికి క్రీడలు ఎంత గానో దోహదపడతాయని తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి వీరివురి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అండర్ 17 బాలికల సాఫ్ట్ బాల్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా విజయనగరం, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలు గెలుపొందగా, బాలుర అండర్ 17 సాఫ్ట్ బాల్ ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా పశ్చిమ గోదావరి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు గెలుపొందాయి. ఆంధ్రప్రదేశ్ జట్టును కూడా ఎంపిక చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుద్దటి స్వామీజీ, అబ్జ ర్వర్ బందారు ప్రసాద్, అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి కే.జయ రాజ్, ఫిజికల్ డైరెక్టర్స్, పిటి అసోసియేషన్ కార్యదర్శి ఎండి కుద్దూస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జుత్తిగ శ్రీనివాస్, టోర్నమెంట్ ఆర్గనై జింగ్ సెక్రటరీ బాచింగ్ శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యా యులు గంగామహేష్, పి శ్రీనివాసు, డి చంద్రశేఖర్, పెద్దిరాజు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి కాకినాడ జిల్లా

డివైడర్‌ను ఢీ కొట్టి లారీ బోల్తా

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట రైల్వే గూడ్స్ షెడ్ ఎదురుగా ఆదివారం తెల్లవారుజామున ఫ్లై ఓవర్ బ్రిడ్జి డివైడర్ ఢీకొని లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అదృష్టవశాత్తు, లారీ బోల్తా కొట్టిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కాకినాడ నుండి సామర్లకోట వైపు వెళ్తున్న ఈ లారీ ఓవర్ ఎక్కే వద్ద మరో వైపు ద్వారపూడి వెళ్లిపోయే మార్గం వద్ద ఉన్న బ్రిడ్జి సెంటర్ గోడను అతి వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, ట్రాఫిక్‌ను సరిదిద్దారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో ప్రమాదానికి గురైన లారీలో ఉన్న డంపింగ్ చెత్తను మరో లారీలోకి తరలించి రోడ్డు క్లియర్ చేశారు.

ఘనంగా రథోత్సవం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట బండ్లమార్కెట్లో వేంచేసి ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి రథోత్సవం ఆదివారం ఉదయం ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ రథోత్సవము బల్ల మార్కెట్ సెంటర్‌లో బయలుదేరి గాంధీ బొమ్మ సెంటర్ మీదగా స్టేషన్ సెంటర్ ప్రాంతాల్లో నిర్వహించారు. గరగ నత్యాలు, శక్తి వేషాలు, పులి డాన్సులు, చిన్నపిల్లలచే కోలాటం విశేషంగా పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండ్రు రాము, పెద్దిరెడ్డి శ్రీనివాసు, గ్రంధి వాసు, ఆవాల సత్తిబాబు, నమ్మి బుజ్జి, అడపాల కృష్ణ, పెద్దిరెడ్డి రామ్ కుమార్, బోండా శివ, కనకమహాలక్ష్మి, బాలమిత్ర మండలి, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాయి హాస్పిటల్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం జెడ్ రాగంపేట శివారు సాయి హాస్పిటల్‌లో జగ్గంపేట అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ విపత్తుల స్పందన, అగ్నిమాపక కేంద్రం ఎస్సై చెల్లె అనిల్ కుమార్, ఎల్ఎఫ్ జి జగదీష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు స్పందించే అంశాలపై పూర్తి అవగాహన కల్పించారు. ముఖ్యంగా డీసీపీ సిలిండర్, సిఓ 2 సిలిండర్ వినియోగం గురించి, సాయి హాస్పిటల్ సిబ్బందికి ఫైర్ సిబ్బంది క్లాసులు చెప్పి వారికి పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ముండ్రు ఎర్రబాబు, అగ్నిమాపక అధికారులు చెల్లె అనిల్ కుమార్, కేవివి శేఖర్, ఎస్‌వివి సత్యనారాయణ, సాయి హాస్పిటల్ సిబ్బంది. అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

సగర సంఘం జిల్లా అధ్యక్షునిగా గుర్రం మహాలక్ష్మి

విశాలాంధ్ర - జగ్గంపేట : ఇటీవల జిల్లా వ్యాప్తంగా సగర సంఘం ఎన్నికల్లో పోటీ చేసి 23 ఓట్ల తేడాతో జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన గుర్రం మహాలక్ష్మి గెలుపొందారు. ఈ సందర్భంగా జగ్గంపేట మండలం సగర సంఘ సభ్యులు ఆదివారం సత్కరించారు. వారిలో జగ్గంపేట మండలం వైసిపి అధ్యక్షుడు రాహుల్ రాజా, మన్యం వారి పాలెం గ్రామ సర్పంచ్ పొట్రు వీర్రాజు ఉన్నారు.

మాజీ ప్రధాని వాజపేయి విగ్రహ ఏర్పాటునకు భూమి పూజ

విశాలాంధ్ర - కాకినాడ : బీజేపీ సీనియర్ నేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఏర్పాటుకు ఆదివారం భూమి పూజ చేశారు. కాకినాడలోని రామారావు పేట మూడు లైట్లు జంక్షన్ వద్ద రాజా ట్యాంక్ ప్రాంగణంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు బీజేపీ శ్రేణులు హాజరయ్యారు. రాజా ట్యాంక్ ప్రాంగణంలో వాజపేయి నిలువెత్తు విగ్రహాన్ని ఈ నెల 21వ తేదీన ఏర్పాటు చేస్తామని 25వ తేదీన ఆయన జయంతిని భారీగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు మాట్లాడుతూ వాజపేయి హయాంలో భారతదేశం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. అందుకని ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఈ ప్రాంగణాన్ని ఎంపిక చేసినట్లు చెప్పారు. వేదమంత్రోచ్చారణతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు ఎనిమిరెడ్డి మాల కొండయ్య, పైడా కృష్ణమోహన్, పైడా భావన ప్రసాద్, వేటుకూరి సూర్యనారాయణ రాజు, మాజీ కార్పొరేటర్లు గోడి సత్యవతి, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ తుమ్మల పద్మ, నాయకులు గోడి వెంకట్, గూటూరు పద్మ, గట్టి సత్యనారాయణ, కర్రి సత్యనారాయణ, కుండల సాయికుమార్, చక్కా రమేష్, అరిపిరాల శ్రీనివాస్, శంకర్ సింగ్, కే గంగరాజు పాల్గొన్నారు.

కోనేటి ఆధునికీకరణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో గల దుర్గా రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం కోనేటి ఆధునికరణ పనులను ఆదివారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో గత కొన్ని సంవత్సరాలుగా శివాలయం అభివృద్ధికి పాటుపడుతుందని గ్రామ ప్రజలకు తెలిసిన విషయమే అని నవీన్ కుమార్ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, టిటిడి సభ్యులు జ్యోతుల నెహ్రూ సహకారంతో గతంలో రాజపూడి శివాలయం కోనేటి నిర్మాణానికి నిధులు సమకూర్చి అభివృద్ధి చేశారన్నారు. ఈ ఆలయం గొప్ప విశిష్టతతో భక్తుల కోరిన కోరికలు తీరడం జరుగుతుందని, ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఒరిస్సా రాష్ట్రం నుంచి భక్తులు అపార నమ్మకంతో వచ్చి శివుని ఆశీర్వాదాలు తీసుకుంటారన్నారు. అలాగే చెడు వ్యసనాలకు బానిసలైన వారు స్వామివారి కడియాలు నిత్యం ధరించడం ఆ తర్వాత కొన్ని సంవత్సరాలు వాటికి దూరంగా ఉండటం ప్రత్యక్షంగా శివుని మహిమ వల్లే జరుగుతుందని ప్రజలు ఘాడంగా నమ్ముతు న్నారన్నారు. ఈ కోనేటిని నూతనంగా ఆధునికరించేందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ సహకారంతో ఎన్ఆర్జిఎస్ నిధుల నుండి కోనేటిని అభివృద్ధి చేస్తున్నట్టు రాజపూడి సీనియర్ నాయకులు రేఖ బుల్లిరాజు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో తెలప రాష్ట్ర కోఆర్డినేటర్ ఎస్వీ ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, జగ్గంపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరి బాబు, జగ్గంపేట పాండ్రంకి రాంబాబు, రాజపుడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి వెంకటేశ్వ రరావు అలి యాస్ బుల్లబ్బు చౌదరి, గనిశెట్టి సన్యాసి రావు, ముమ్మన దుర్గ, సంగన నారాయణ రావు, నంగన శ్రీను, డోకల శివ, బత్తుల గణేష్, మంచాల హేమాద్రి ప్రసాద్, తాండ్రంగి అచ్చారావు, తిరువీధుల పర మటయ్య, అచ్చిరాజు, ఆలయ కమిటీ చైర్మన్ సూరిబాబు, అర్చకులు పాలంకి బద్రి నారాయణమూర్తి, వైస్ చైర్మన్ గేద్దం శ్రీను, ఎండిఓ చంద్రశేఖర్, ఎనర్జీఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్ విజన్ వాటర్ ప్లాంట్ బహూకరణ

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : స్థానిక రామారావు పేటలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ (ఓరియంటల్) పాఠశాలకు సుమారు రూ.1,50,000 విలువ చేసే వాటర్ ప్లాంట్‌ను లయన్స్ విజన్ క్లబ్ బహుకరించగా, లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో మహిళలు అత్యధికంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. లయన్స్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి కార్యక్రమాలను నిర్వహిస్తూ వారి జీవితాలలో ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారని కొనియాడారు. ప్రతి నెల క్రమం తప్పకుండా వృద్ధాశ్రమాలకు సహకారాన్ని అందించడమే కాక ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహణకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అభినందించారు. వాటర్ ప్లాంటును ఆదిలక్ష్మి సోమశేఖర రావు జ్ఞాపకార్థం వారి వంశీకులైన అనన్య, సోమేశ్వరరావు, భానుమతులు దాతలుగా ముందుకు రావడం పట్ల లయన్స్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు రక్షణ మంచినీటి సరఫరాకు ఎటువంటి అవాంతరం కలగకుండా నిరంతరం జరిగేలాగా లయన్స్ జోన్ చైర్పర్సన్ ఎంఎస్ఆర్ వి సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని అభినందిస్తూ వివిధ ప్రాజెక్టుల నిర్వహణకు దాతల నుండి ప్రత్యేక సహాయ సహకారాలను తీసుకురావడంలో ఎమ్మెస్సార్వి తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ స్ఫూర్తిదాయకమని లయన్స్ గవర్నర్ అన్నారు. కార్యక్రమానికి లయన్స్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు నల్లమిల్లి శ్రీదేవి రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి బులుసు శ్రీవాణి, కోశాధికారి వి జయలక్ష్మి, జోన్ చైర్ పర్సన్ మణిబాబు, మాండలిక ప్రసన్న ఈశ్వర కుమార్, లింగమల్లి కృష్ణమూర్తి, వినోద్, మెట్ట రాధా, పుత్రరావు, జయలక్ష్మి, సాయి, బాబా మండలిక శాస్త్రిలు పాల్గొన్నారు. నయన కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ రావుల శ్రీరామ్, డెంటల్ క్యాంపు డాక్టర్ స్వరూప్‌ల ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించారు. అంతకుముందు లైన్స్ గవర్నర్చే మొక్కలు నాటే కార్యక్రమాన్ని లయన్స్ విజన్ క్లబ్ నిర్వహించింది. ప్రకృతి రాగ సంస్థ అధినేత కెప్టెన్ మల్లికార్జున్‌రావుచే పాఠశాల పిల్లలందరికీ పరీక్ష అట్టలు మరియు బిస్కెట్లను లయన్స్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

నీటి ఎద్దడికి నివారణ చర్యలు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఆకుమడులకు నీటి యద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని తూర్పు డెల్టా చైర్మన్ మురాల శెట్టి సునీల్ కుమార్ ఆదివారం తెలిపారు. మండలంలో ఎండపల్లి, కొత్తపల్లి గ్రామాలులో ఆకుమడులకు నీటి ఎద్దడి ఉందని తెలిపిన రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలు విని, మూడు రోజులలో పూర్తి స్థాయిలో నీరు అందిస్తాం అని, పీబీసీ నుండి నీటి సామర్థ్యం పెంచేందుకు అన్ని చర్యలు చేపడుతున్నాం అని, ఏలేరు నుండి సోమవారం నీటిని విడుదల అవుతుందని, రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పిఠాపురం నియోజకవర్గంలో రైతులు నీటి కోసం ఎటువంటి ఇబ్బందులు పడకూడదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పిఠాపురం నియోజకవర్గ శాసన సభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం మాజీ శాసనసభ్యులు పెండెం దొరబాబు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మి, డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, రావు అక్షయ్, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, డిఇ సంతోష్ కుమార్, తలారీ త్రిమూర్తులు, గుండ్ర రాజ దొర, శ్రీనివాస్, సనా నాగు, కొండబాబు, మల్లిబాబు జనసేన నాయకులు, రైతులు పాల్గున్నారు.

తైక్వాండో శిక్షణతో మనోధైర్యం

- ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ
- ఉత్సాహంగా తైక్వాండో బెల్ట్ ఎగ్జామ్స్

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : టైక్వాండో శిక్షణ పొందడం వల్ల ప్రతి ఒక్కరికి మనోధైర్యం కలిగి ఆరోగ్యంగా జీవించవచ్చని ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల ప్రాంగణంలో టైక్వాండో శిక్షణకు సంబంధించిన బెల్ట్ పరీక్షలను జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి అర్జునరావు నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ మాట్లాడుతూ టైక్వాండో శిక్షణ వల్ల ముఖ్యంగా బాలికలు మనోధైర్యం కలిగి ధైర్యంగా, స్వేచ్ఛగా జీవించడానికి అవకాశం ఉంటుందన్నారు. బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ నేర్పించాలని రాష్ట్ర శాసనమండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక టైక్వాండో శిక్షకులను నియమించి బాలికలకు సెల్ఫ్ ప్రొటెక్షన్‌కు సంబంధించిన శిక్షణ గత కొన్ని నెలలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా టైక్వాండో క్రీడలలో జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో రాణించి కాకినాడకు జిల్లాకు రాష్ట్రానికి దేశానికి పేరు తీసుకురావాలని ఆమె ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. టైక్వాండో శిక్షణ పొందడం ద్వారా ఆరోగ్యపరంగా కూడా ఫిట్‌గా ఉండడంతో పాటు, సెల్ఫ్ ప్రొటెక్షన్ ద్వారా మనోధైర్యం పొందడం, జాతీయ స్థాయిలో రాణించిన సర్టిఫికెట్లను పొందడం ద్వారా మంచి ఉన్నత విద్యాభ్యాసం అందిస్తున్న కాలేజీలలో సీట్లు పొందడం, ప్రభుత్వ ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలను దక్కించుకోవడానికి కూడా అవకాశం ఉందన్నారు. ఇప్పటికే టైక్వాండో జిల్లా ప్రధాన కార్యదర్శి బి అర్జునరావు వద్ద శిక్షణ పొందిన చాలామంది ఐఐటి, ఎన్ఐటి, మెడికల్ వంటి ఉన్నత విద్యాసంస్థలలో సీట్లు పొంది ప్రస్తుతం చాలా ఉన్నత స్థాయిలో సెటిల్ అవడం గర్వకారణమన్నారు. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన పెద్ద పెద్ద ఉద్యోగాలను కూడా చాలామంది స్పోర్ట్స్ కోటా ద్వారా సాధించారన్నారు. అందువల్ల పాఠశాల స్థాయి నుండే విద్యార్థుల క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఏదో ఒక క్రీడలో పాల్గొనడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చున్నారు. క్రీడలను చిన్నప్పటినుండి కూడా వదలకుండా ప్రతిరోజు ఆడుతూ ఉండాలన్నారు. అదేవిధంగా భారమైన సరే పిల్లలను ఉదయాన్నే లేపి టైక్వాండో శిక్షణకు తీసుకొస్తున్న తల్లిదండ్రులను ఎమ్మెల్సీ పద్మశ్రీ అభినందించారు. అదేవిధంగా విద్యార్థినీ, విద్యార్థులకు మంచి ఆహార అలవాట్లను అలవాటు చేయాలని విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం జాతీయ స్థాయి టైక్వాండో పోటీలలో రాణించిన వారికి, గతంలో బ్లాక్ బెల్ట్ ఎగ్జామ్ ఉత్తీర్ణత సాధించిన వారికి ఆమె సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అనంతరం తైక్వాండో శిక్షణలో వందలాదిమంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారికి ఉన్నత భవిష్యత్తు అందేలా చేయడమే కాకుండా కాకినాడకు జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తున్న సీనియర్ కోచ్, జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి అర్జునరావును సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి రిఫరీలు, సీనియర్ క్రీడాకారులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పీఆర్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - రాజోలు : పీఆర్టీయూ నూతన కార్య వర్గం ఎన్నిక ఆదివారం జరిగింది. పొదలాడ అల్లూరి సీతారామరాజు మెమోరియల్ పాఠశాల నందు జరిగిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయి సమావే శంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు మిట్ట కృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎఎమ్ గిరి ప్రసాద్ పాల్గొని జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా దీపాటి సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా మొంగం అమృత రావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాలం శ్రీనివాసరావులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. అనంతరం జరిగిన సమావేశంలో వివిధ ఉపా ధ్యాయ సమస్యలపై చర్చించడం జరిగింది. సిఆర్‌పిలు, మధ్యాహ్న భోజన వర్కర్లు నైట్ వాచ్మెన్లు తమ సమస్యలపై రాష్ట్ర నాయకులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంగం బ్రహ్మాజీ రావు, కంకటాల చంద్రశేఖర్, ఎరుబండి సత్యనారాయణ, కాకినాడ జిల్లా అధ్యక్షులు చింతాడ ప్రదీప్ కుమార్, తూర్పుగోదావరి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు పళ్ళ రాజారావు, మాజీ అధ్యక్షులు తిలక్ బాబు, నరాల కృష్ణ కుమార్, కె సువర్ణ రాజు, మామిడిశెట్టి గోపాలకృష్ణ, ఎల్ శ్రీమన్నారాయణ, వివిధ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

మెడికవర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వనమాడి

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : కాకినాడ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ విశేష గుర్తింపు పొందిన కాకినాడ మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) తన కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్స్ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని, ఆధునిక వైద్య సదుపాయాలతో పాటు అనుభవజ్ఞులైన వైద్యుల సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆరోగ్య పై అవగాహన పెంపొందించే విధంగా రూపొందించిన ఈ క్యాలెండర్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడ సెంటర్ హెడ్ శుభాకరరావు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యదేవుని కల్యాణోత్సవాల సన్నాహక సమావేశం

విశాలాంధ్ర - పెదపూడి : సకల ప్రాణికోటికి ప్రత్యక్షదైవం అయిన శ్రీఉషా, పద్మిని, ఛాయా, సౌంజ్ఞ సమేత శ్రీసూర్యనారాయణ స్వామి కళ్యాణోత్సవాల ఏర్పాట్ల కోసం ఉత్సవ కమిటీ సన్నాహక సమావేశం ఆది వారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. జనవరి 25వ తేదీన ఆదివారం రథసప్తమి, 29 తేదీన గురువారం స్వామి వారి కళ్యాణం జరుపుకునేందుకు కమిటీ నిర్ణ యించింది. శ్రీ సూర్యదేవుని కళ్యాణోత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకోవాలని తీర్మానించారు. ఉత్సవంలో బాణానంచా కాల్పులు, మిరుమిట్లుగొలిపే విద్యుత్ దీపపు కాంతులు, బుట్టబొమ్మలు, శక్తి వేశములు, డాన్స్ బేబి డ్యాన్సు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్ర మాలలో ది గొల్లలమామిడాడ శ్రీసూర్యదేవా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

21 నుంచి కాకినాడ జెఎన్‌టియుకెలో

విశాలాంధ్ర - కాకినాడ : జన విజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా శాఖ సమావేశం అధ్యక్షులు కెఎమ్ఎమ్ఆర్ ప్రసాద్ అధ్యక్షతన ఆదివారం ఉదయం యుటిఎఫ్ హోంలో జరిగింది. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు, జెఎన్‌టియుకె కాకినాడ నందు ఈనెల డిసెంబర్ 21,22,23 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలకు ముందస్తు ప్రణాళిక నిమిత్తం జరిగిన ఈ సమావేశంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సురేష్ పాల్గొని సైన్స్ సంబరాల ప్రణాళిక తెలిపారు. చెకుముకి సైన్స్ సంబరాల్లో మూడు రోజుల పాటు సైన్సు ప్రయోగాలు, క్విజ్, రాపిడ్ రౌండ్, పరీక్ష, ఫీల్డ్ ట్రిప్, సైంటిస్ట్‌లతో ముఖాముఖి, వంటి కార్యక్రమాలతో నిర్వహణకు ప్లానింగ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యమయ్యేలా చూడాలని అధ్యక్షులు తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రిమూర్తులు రెడ్డి మాట్లాడుతూ మండల కార్యకర్తలను కూడా సమీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌హెచ్ పి వర్మ బాధ్యులను ఎంపిక చేశారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మేకా సుబ్బారావు, వియస్ రెడ్డి, దాడి పద్మనాభం, సమతా కన్వీనర్ ఉమా మంగతాయారు, ఉపాధ్యక్షులు యన్ సూర్యనారాయణ, యన్ పద్మావతి, యుఎస్ఎన్ రెడ్డి, పి పావని, సత్యనారాయణ రాజు, చంటిబాబు, రామకృష్ణ, ఈశ్వరరావు, వియస్‌వి సందీప్, కోటి, సతీష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం

అన్నవరం -533406, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్

ఇ -ప్రొక్యూర్ మెంట్- టెండరు కం బహిరంగ వేలము ప్రకటన

ఆర్.సి.నెం.సి4/46562/2025, 13-12-2025

శ్రీ స్వామి వారి దేవస్థానసమునకు సంబంధించిన ఈ దిగువ ఐటమ్ నకు ఇ-ప్రొక్యూర్ మెంట్ సీల్డు టెండరు కం బహిరంగవేలం నిర్వహించబడును.

వ.సం	వివరములు	ప్రథమ ధరావత్తు రూ.లు	కాలపరిమితి
1	రత్నగిరి కొండపై పడమర రాజుగోపురం వద్ద గల కాఫీ, టీ, స్టాల్ వ్యాపారం నిర్వహించుకొను లైసెన్స్ హక్కునకు రెండవ (2) పర్యాయము	1,00,000/-	2 సం.లు

పై తెలిపిన ప్రకారం ఈ -ప్రొక్యూర్మెంట్ మరియు సీల్డు టెండరు కం బహిరంగ వేలం నిర్వహించబడును. టెండరు షెడ్యూల్సును **ది. 14-12-2025 నుండి ది. 16-12-2025** వరకు కార్యాలయ పనివేళలలో టెండరు షెడ్యూల్ రూ:1000/- + 18% మొత్తము రూ:1180/-లు చెల్లించి పొందవచ్చును. టెండరు షెడ్యూల్ ను **ది. 17-12-2025న ఉదయం 11.00** గంటలకు కొండపై కళావేదిక వద్ద వుంచబడిన టెండరు బాక్సు నందు వేయవలెను. టెండర్ కమ్ బహిరంగ వేలం మరియు ఇ- ప్రొక్యూర్ మెంట్ నిర్వహించబడును. బహిరంగ వేలం నిర్వహించిన తదుపరి మాత్రమే సీల్డు టెండరు బాక్సు తెరవబడును. ఇ- ప్రొక్యూర్మెంట్ కొరకు వెబ్‌సైట్ www.eprocurement.gov.in ను సంప్రదించవచ్చును. మరియు కార్యాలయము పనివేళలలో ఫోన్ నెం 9505272711, 7207335477 నందు సంప్రదించవచ్చును.

సం/- వేంద్ర త్రినాదరావు

రీజినల్ జాయింట్ కమీషనర్ & కార్యనిర్వహణాధికారి

గౌరవనీయులైన శ్రీ 3వ అదనపు జిల్లా కోర్టు జడ్జి, కాకినాడ

ARB E.P. 623 of 2025 in AC No.577/2020

Between:

M/s.Shriram Finance Limited, (Formely known as Shriram Transport Finance Co. Ltd.,) Branch office Kakinada, rep by its recovery incharge officer & GPA holder **Mr. K. Venkataramana, S/o. Pothuraju** ...D.Hr.

and

1. Dadala Manga, W/o. Paparao, Aged. 40 yrs., D.No.1-7/, Madhura Nagar, S.Atchutapuram, Near Binny Church, Kakinada.

2. Srikakolapu Venkateswara Rao, S/o. Venkata Ramana, aged 54 yrs., D.No.1-97, Ambedkar Nagar, S.Atchutapuram, Kakinada.

3. M/s. Ramana Auto Financiers, Rep. by its Proprietor. Ogirala Dhana Lakshmi, D.No.24-9-1/4, Beside Rammagu Ramkoti Mydhanam, East Road, Vijayawada-520003 ...JDR's.

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ బాబూతు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ DHR దాఖలు చేసిన EPలో 2వ JDRకు మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు OR 21.Rule 22 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికీ సదరు 2వ JDR తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు EP ది.**16-12-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన, పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 నిILకు హాజరై అభ్యంతరాలు తెలియపరచుకోవలెను. లేని ఎడల పై EP తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పెదపాటి శ్రీనివాసబాబు, అడ్వకేట్,

కాకినాడ డోర్ నెం.24-2-6/1, కచ్చేరిపేట,

ది.14-12-2025 కాకినాడ, సెల్: 99517 19601

రాజోలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు పట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రాజోలు పొన్నాడ బిల్డింగ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన విశాల్ మెగా మార్ట్‌ను ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాల్ మార్ట్ మొట్ట మొదటి స్టోర్‌ను రాజోలు పొన్నాడ బిల్డింగ్ నందు ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో ఉండేలా అన్ని రకాల నిత్యావసర వస్తువులతో పాటు గృహోపకరణాలు తక్కువ ధరలకే విక్రయించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వాడ్రేవు పాపయ్య పంతులు, సర్పంచ్ రేవు జ్యోతి, పొన్నాడ సూర్యారావు, పొన్నాడ సూర్య ప్రకాష్, కాసు శ్రీనివాస్, గుండాబత్తుల తాతాజీ, కాట్న రాజు, నామన షణ్ముఖేశ్వర రావు, విప్పర్తి సాయిబాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, విశాల్ మార్ట్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

థ్రెడ్ ఆర్ట్‌లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చిత్రపటం

- యువకుల ప్రతిభకు ప్రశంసలు
-15 రోజులు శ్రమించి రూపొందించిన యువకులు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలం కేంద్రంలోని ఉచ్చిలి గ్రామానికి చెందిన పలువురు యువకులు థ్రెడ్ ఆర్ట్‌లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అద్భుతమైన చిత్రపటాన్ని రూపొందించి ప్రశంసలు అందుకున్నారు. సుమారు 15 రోజుల పాటు శ్రమించి, యూట్యూబ్ ద్వారా థ్రెడ్ ఆర్ట్ నేర్చుకుని ఈ కళాఖండాన్ని రూపొందించినట్లు యువకులు తెలిపారు. వాడపాలెంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఈ థ్రెడ్ ఆర్ట్ చిత్రాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకి యువకులు బహూకరించారు. కొత్తపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యేపై ఉన్న అభిమానంతోనే ఈ చిత్రాన్ని రూపొందించామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు థ్రెడ్ ఆర్ట్‌ను ఆసక్తిగా పరిశీలించి, యువకుల ప్రతిభను ఎంతో మెచ్చుకున్నారు. యూట్యూబ్ ద్వారా నేర్చుకుని ఇంత అద్భుతమైన కళాఖండాన్ని రూపొందించడాన్ని ప్రశంసిస్తూ యువకులను అభినందించారు. ఇలాంటి సృజనాత్మక కళలకు మరింత ప్రోత్సాహం అందిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, యువకులకు బహుమతులు అందజేశారు. యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి ప్రయత్నాలు మరింత అవసరమని, కళారంగంలో ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం సహకారమందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

మ్యాజిక్ ఫ్యామిలీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికుడు ప్రముఖ మనస్తత్వవేత్త శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో శ్యామ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ సౌజన్యంతో స్థానిక మాతృమూర్తి ఆలయం వద్ద పేదలకు పంపిణీ చేయుటకు నూతన క్యాలెండర్‌ను మడికి ఇంజనీరింగ్ అసిస్టెంట్ బల్ల శ్రీకాంత్ ప్రారంభించారు. అనంతరం తొలి క్యాలెండర్‌ను శ్యామ్ తన మాతృమూర్తి విగ్రహం వద్ద పెట్టి తల్లికి ఘన నివాళులర్పించారు. సుమారు 5వేల క్యాలెండర్స్‌ను పేదలకు పంపిణీ చేయనున్నట్టు ఈ సందర్భంగా శ్యామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు డాక్టర్ మోహిత్, సీత, సూర్యచంద్రరావు, శ్యామ్, అన్నపూర్ణ, శ్రీకాంత్, తేజశ్రీ, రిషిత్, జాన్వికలు పాల్గొన్నారు.

గోగన్నమఠంలో హిందూ సమ్మేళనం

విశాలాంధ్ర - మామిడికుదురు : మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని శృంగవృక్షం పీఠాధిపతి సాయిదత్త నాగానంద సరస్వతిస్వామీజీ ఉద్బోధించారు. గోగన్నమఠంలో ఆదివారం హిందూ సమ్మేళనం సభ జరిగింది. నిర్వహణ సమితి అధ్యక్షులు భూపతిరాజు సత్యనారాయణరాజు(సత్తిబాబురాజు) అధ్యక్షతన జరిగిన సభలో స్వామీజీ మాట్లాడారు. అన్ని మతాలను సమానంగా చూడమని హిందూ మతం చెబుతుందన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అంతా ఐక్యంగా ఉండాలన్నదే లక్ష్యమని చెప్పారు. ప్రాచీన సనాతన ధర్మ పరిరక్షణ మన అందరి బాధ్యత, కర్తవ్యంగా గుర్తించాలన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆ మహాయజ్ఞాన్ని స్వీకరించి వందేళ్లు పూర్తి చేసుకోవడం మనందరికీ ఆనందదాయకం అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కోలాటం, ఆధ్యాత్మిక కార్యక్ర మాలు భక్తులను మంత్ర ముగ్ధుల్ని చేశాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అల్లు విజయలక్ష్మి సురేష్ బాబు, సమితి ఉపాధ్యక్షులు సాగి పాపయ్యరాజు, కశిరెడ్డి వెంకటపేరయ్య. కాండ్రేగుల వెంకటరెడ్డి, కార్యదర్శి ఆదుర్తి విద్యా సాగర్, సహాయ కార్యదర్శులు యెరుబండి లక్ష్మయ్య, నామన వెంకన్నబాబు, భూపతి గంగాధరరావు పాల్గొన్నారు.

విజయవంతంగా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ టోర్నమెంట్

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె క్రీడా ప్రాంగణంలో ఈనెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ (ఏఐయు) సహకారంతో జెఎన్‌టియుకె, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, సురంపాలెం, రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్, కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసాయి. ఆదివారం జరిగిన ఫైనల్ పోటీలలో చెన్నైలోని మద్రాస్ యూనివర్శిటీ పై చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్శిటీ 3-0 తేడాతో గెలుపొంది విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన ఎస్ఆర్ఎం యూనివర్శిటీ టీమ్‌కు అంతర్జాతీయ వాలీబాల్ & బీచ్ వాలీబాల్ క్రీడాకారుడు ఎంసిహెచ్ఆర్ కృష్ణం రాజు, కాకినాడ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ గరికపాటి బిందు మాధవ్, ఐపిఎస్, ఉపకులపతి ప్రొ సిఎస్ఆర్ కె ప్రసాద్, ఏఐయు అబ్జర్వర్ డాక్టర్ ఇ త్రిమూర్తులు ట్రోఫీని బహూకరించి గెలుపోటములను సమానంగా స్వీకరించినపుడే ఏ రంగంలోనైనా ముందంజలో ఉంటామన్నారు. రన్నర్ టీమ్‌గా నిలిచిన మద్రాస్ యూనివర్శిటీ టీమ్‌ను కూడా వారు ప్రత్యేకంగా అభినందించారు. తృతీయ స్థానం కోసం జరిగిన పోటీలో తమిళనాడులోని భారతియార్ యూనివర్సిటీ పై కేరళలోని కాలికట్ యూనివర్సిటీ 3-2 స్కోర్ తేడాతో గెలిచినట్లు యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ & టోర్నమెంట్ కన్వీనర్ డా జి శ్యామ్‌కుమార్ తెలిపారు. ప్రథమ స్థానంలో ఎస్ఆర్ఎం యూనివర్శిటీ, ద్వితీయ స్థానం మద్రాస్ యూనివర్శిటీ, తృతీయ స్థానంలో కాలికట్ యూనివర్సిటీ, నాల్గవ స్థానంలో భారతియార్ యూనివర్సిటీలు నిలిచాయన్నారు. ఈ పోటీలలో నాలుగు స్థానాలు సాధించిన జట్టులు మణిపాల్ యూనివర్సిటీ జైపూర్ జరుగనున్న అల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ పోటీలలో పాల్గొంటాయి అని టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా జిపి రాజు పేర్కొన్నారు. మొదటి నాలుగు స్థానాలలో నిలిచిన టీమ్స్‌కి నగదు బహుమతులు కూడా అందజేశారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు యూనివర్శిటీ అధికారులను, క్రీడా విభాగం అధికారులను ఉపకులపతి ప్రొ సిఎస్ఆర్‌కె ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ పి సుబ్బారావు, రిజిస్ట్రార్ ప్రొ ఆర్ శ్రీనివాసరావు, ఓఎస్‌డి ప్రొ డి కోటేశ్వరరావు, స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ డా ఎ కృష్ణ మోహన్, యూనివర్శిటీ డైరెక్టర్‌లు, కోచ్‌లు, మేనేజర్‌లు, ఫిజికల్ డైరెక్టర్‌లు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవతోనే సంతృప్తి : మధుసూదనరావు

విశాలాంధ్ర - రామచంద్రపురం : సత్య సాయి ట్రస్ట్ ఫర్ సోషల్ వెల్ఫేర్ విశాఖపట్నంకు చెందిన శివకోటి మధుసూదన రావు ఆధ్వర్యంలో, రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షా రామలో ఆదివారం 800 మంది వృద్ధులకు, మహిళలకు, వికలాంగులకు, పేద వారికి సుమారు 4 లక్షలు విలువగల దుప్పట్లు, చీరలు ఉచితంగా పంపిణీ చేశారు. వీటితో పాటు తమ బృందం స్వయంగా వండిన భోజనం ప్యాకెట్లు, బాబా వారి ప్రసాదం అందజేసారు. ఈ సందర్భంగా మధుసూదన రావు మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలు నుండి తమ బృందం 50 మంది సభ్యులుతో, విశాఖపట్నం నుండి ద్రాక్షారామ వచ్చి పేద ప్రజలకు బాబా ఆశీస్సులతో సేవ చేయడం మా అందరికీ ఆనందంగా ఉందని తెలిపారు. ద్రాక్షారామ బెస్తావీధిలో తమ బృందం స్వయంగా భోజనం తయారుచేసి ప్యాకింగ్ చేసి వచ్చిన వారందరికీ పంపిణీ చేశామని తెలిపారు. ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ పి సుజాత దంపతులు విచ్చేసారు. బాబా ఆశీస్సులతో తాము నిత్యం పేద ప్రజలకు చేస్తున్న సేవలు ఎంతో తృప్తిని కలిగిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాట్ల అప్పారావు, యాట్ల నాగేశ్వరరావు, మాకం కామేశ్వరరావు, విసా ప్రగడ కృష్ణమూర్తి, మాకం పద్మావతి, యాట్ల రోజారాణి, యాట్ల విజయ, యాట్ల లక్ష్మి, మాకం లక్ష్మి మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

'సంక్రాంతికి వస్తున్నాం' బుక్ ఆఫ్ రికార్డ్స్ బుక్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పిఠాపురం : ప్రముఖ సినీ నటుడు హీరో విక్టరీ వెంకటేష్, రాణా బాబు జన్మదిన వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. అయితే టౌన్ ఎస్ఐ మణి కుమార్, ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ చేతుల మీదుగా సంక్రాంతికి వస్తున్నాం బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను ఆవిష్కరణ చేశారు. కుటుంబ కథ చిత్రాలకు క్యారఫ్ అడ్రస్ విక్టరీ వెంకటేష్ అన్నారు. జనవరి 12న విడుదల వుతున్న మన శంకర్ వరప్రసాద్ మూవీలో వెంకటేష్ నటిస్తున్నారన్నారు. త్రివిక్రమ్ నిర్మి స్తున్న ఆదర్శ కుటుంబం వచ్చే సమ్మర్‌కు విడు దలవుతుందన్నారు. వెంకటేష్ అభిమానులు వడ్డీ నాని, సాయి, నాగబాబు, రామకృష్ణ పాల్గొన్నారు.

కోనసీమలో నేలవిడిచి సాము చేస్తున్న కూటమి

- కాపులకు మొండి చెయ్యి, ఎస్సీలకు గుండు సున్నా
- మంత్రి లేని అనాథ అంబేద్కర్ కోనసీమ జిల్లా

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అధికార కూటమి ప్రభుత్వం బలమైన ఓటు బ్యాంకు కలిగి గెలుపోవటములను నిర్ణయించి ప్రధాన సామాజిక వర్గాలను పక్కనపెట్టి కూటమి ప్రభుత్వం వీలు వెంబడి వ్యవహరించు వారిని నెత్తిన పెట్టుకొని పెద్ద సాహసమే చేస్తుందని రాజకీయ పండితులు ఆశ్చర్యపోతున్నారు. ఎంతో రాజకీయ ప్రాధాన్యత కలిగి గెలుపోవటములను నిర్ణయించే కాపు, ఎస్సి వర్గాలు ఆవేదనతో రగిలిపోతున్నాయి. తన రాజకీయ జీవితాన్ని తెలుగుదేశం పార్టీకి అర్పించిన సీనియర్ ఎమ్మెల్యే కాపుల్లో మంచి పట్టున్న పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్పను ఏ పదవి లేకుండా పక్కన పెట్టడంతో కాపులు అధిష్టానం తీరుపై మండిపడుతున్నారు. పేరుకి పెద్దాపురం ఎమ్మెల్యే అయినా కోనసీమ స్వస్థలం కావడంతో ఈ ప్రాంతంలో చినరాజప్పకు కాపుల్లో మంచి పట్టుంది. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీనియర్ నాయకుడు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు ఈసారి మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తారని అందరూ భావించారు. అందరూ అంచనాలు తారుమారు చేస్తూ ఎలాంటి రాజకీయ అనుభవం లేని వైసీపీ నుండి వచ్చిన కార్యకర్తకు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యే అయ్యాక మంత్రిని చేశారని వారు ఆ వర్గాలు కస్సు మంటున్నాయి. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎస్సీలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించటం ఆనవాయితీగా వస్తోంది. ఈసారి ఆ అనవాయితీనీ కూటమి ప్రభుత్వం పక్కన పెట్టింది. సీనియర్ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావుకి ఇస్తారని భావించినా దళితులకు బంగపాటు తప్పలేదు. తాజాగా జరుగుతున్న రాజకీయ పరిణామాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి మండపేట నియోజకవర్గం తూర్పుగోదావరి జిల్లాలోనూ, రామచంద్రపురం నియోజకవర్గం కాకినాడ జిల్లాలోని కలిసిపోయాయి. పరిపాలన సౌలభ్యం కోసం మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్యమంత్రిని ఒప్పించి మండపేటను, రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయించారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ తన పలుకుబడి వినియోగించి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి కాకినాడలో చేర్పించారు. దీనితో మంత్రి సుభాష్ కూడా కాకినాడ జిల్లా మంత్రిగా మారిపోయారు. ఈ పరిణామంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించే వారు లేక ప్రభుత్వంలో జిల్లా సమస్యలు పరిష్కరించేవారు లేక మంత్రివర్గంలో స్థానంలోని జిల్లాగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మిగిలిపోయింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ జిల్లాపై దృష్టి సారించి సమర్థుడైన ఎమ్మెల్యేను మంత్రివర్గంలోకి తీసుకోవాలని కోనసీమ ప్రజానీకం ముక్తకంఠంతో కోరుతోంది.

22న పీవీరావు వర్ధంతి కార్యక్రమం

విశాలాంధ్ర - అమలాపురం : ఈనెల 22న పివి రావు 20వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఘన నివాళులు అర్పించాలని ఆదివారం డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశం నిర్ణయిం చింది. త్వరలోనే సమయం, ఎక్కడ నిర్వహించేది వివరాలు..కరపత్రాల ద్వారా సోషల్ మీడియా ద్వారా తెలియజేయడం జరుగు తుందని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జల్లి శ్రీనివాసరావు తెలియజేసారు. సమావేశం ప్రారంభం లో ప్రముఖ పార్లమెంటరియన్, మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ కుసుమకృష్ణమూర్తి మృతికి కొద్ది సేపు మౌనం పాటించి మాల మహానాడు నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెయ్యల పరశు రాముడు, డిబి లోక్. నాతి శ్రీనివాసరావు, గెద్దం సురేష్ బాబు, ఇసుకపట్ల రఘుబాబు, నక్కా సం పత్ కుమార్,పెయ్యల శ్రీనివాసరావు, మల్లేశ్వర రావు, గూటం సాయి, కొంకి వెంకట బాబ్జి, సాధనాల శ్రీను, రేవు తిరుపతిరావు, బొంతు రమణ, సరెళ్ల రామకృష్ణ, గెల్లా రాజేంద్ర, వెన్నపు పెద్ద, దేవరపల్లి నరేష్, గిడ్ల శ్యామ్, ఉబ్బన శ్రీను, కాశి వెంకట్రావు, మెండి డేవిడ్ అంబేద్కర్, వాకపల్లి హరీష్, సాపే రమేష్, రొక్కాల నాగేశ్వరరావు, గంటా అరుణ్, ఇవివి సత్యనారాయణ, మాదే విజయ్ పాల్గొన్నారు.

జనవరి 12న రంకిరెడ్డి కాశీ విశ్వనాథం బాడీ బిల్డింగ్ పోటీలు

విశాలాంధ్ర - అమలాపురం : జనవరి 12వ తేదీన జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రంకరెడ్డి కాశి విశ్వనాథం బాడీ బిల్డింగ్, ఫిజిక్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ 2026 పోటీలను ఆఫీసర్ రిక్రియేషన్ క్లబ్, అమలాపురంలో నిర్వహిస్తున్నట్లు కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వంటెద్దు వెంకనాయుడు తెలిపారు. పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను అసోసియేషన్ ప్రతినిధుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ పోటీల వివరాలను సెక్రెటరీ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలుపుతూ ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు, బాడీ బిల్డింగ్, మాస్టర్స్ మరియు ఫిజిక్స్ స్పోర్ట్స్ విభాగాల్లో 12 క్యాటగిరీలలో పోటీలను నిర్వహించి, ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాల గెలుపొందిన వారికి నేషనల్ షీల్డ్స్, మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్ మరియు నగదు పురస్కారాలను బహుకరిస్తామని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు యనుముల కృష్ణ పద్మరాజు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పప్పుల శ్రీరామ చంద్రమూర్తి, కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నగబేరి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు గారపాటి చంద్రశేఖర్, అమలాపురం మండలం వైస్ ఎంపీపీ అడపా వెంకటసుబ్రహ్మణ్యం, అసోసియేషన్ మెంబర్స్ మట్టపర్తి వెంకటసముద్రం, నార్ని శ్రీను, చిక్కం రాజబాబు పాల్గొన్నారు.

స్మశానానికి దారి లేక అల్లవరంలో ఆందోళన

విశాలాంధ్ర - అల్లవరం : స్మశానానికి వెళ్లేందుకు దారి లేక అల్లవరం పంచాయతీ గంగ్రోతుమెరక శివారు మెరక ప్రాంతంలో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. బ్రిటిష్ కాలం నుండి ఈనాటి వరకు ప్రభుత్వ రహదారి అభివృద్ధి చేయడంలో అధికారులు నాయకులు నిర్లక్ష్యం చూపుతున్నారని ఆందోళన చెందుతున్నారు. గ్రామస్తులు రేలంగి మోహన్, పోతుల బాబురావు, పలువురు అందించిన వివరాల ప్రకారం పూర్వం నుండి స్థానిక ఎన్ని కల్లో నాయకులు మా ప్రాంతానికి వచ్చి రహదారులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్ప టివరకు అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం చూపారని తెలిపారు. ఏ అపాయం వచ్చినా మెయిన్ రోడ్డుకి రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పెన్షన్ పంపిణీలో కనీసం మా ప్రాంతానికి రాకుండా ఒకచోట ఉండి గ్రామస్తులందరినీ అక్కడికి రమ్మంటున్నారని తెలిపారు. మొంథా తుఫాన్ వచ్చిన ప్రజా ప్రతినిధులు అధికారుల మా ప్రాంతానికి రాలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా ప్రాంతాలను పరిశీలించి స్మశాన వాటిక వెళ్ళేందుకు దారి అభివృద్ధి చేయాలని తెలుపుతున్నారు.

ఘనంగా కుసుమ కృష్ణమూర్తి అంత్యక్రియలు

విశాలాంధ్ర - అమలాపురం : దివంగత మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి భౌతిక కాయానికి రాజమండ్రి ఎయిర్‌పోర్ట్‌లో మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ పుష్పాంజలు ఘటించారు. అమలాపురంలో అభిమానులు కుసుమ కృష్ణమూర్తి భౌతిక కాయానికి ఘనంగా నివాళులర్పించారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, గన్నవరం ఎమ్మెల్యే, గిడ్డి సత్యనారాయణ, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ, మాజీ మంత్రి పరమట వీర రాఘవులు, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి, మాజీ ఎంపీలు అయితాబత్తుల బుచ్చి మహేశ్వరరావు, చింతా అనురాధ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పినిపే శ్రీకాంత్, గన్నవరపు శ్రీనివాసరావు, గొల్లపల్లి డేవిడ్, వంటెద్దు వెంకన్నాయుడు, డిఎంఆర్ శేఖర్, ఉండ్రు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తురి శ్రీనివాస్, అయితాబత్తుల సుభాషిని, ముషిణి రామకృష్ణారావు, దళిత నాయకులు డిబి లోక్, పెనుమాల చిట్టిబాబు, ఇసుకపట్ల రఘుబాబు, గెద్దం సురేష్ బాబు, గిడ్ల వెంకటేశ్వరరావు, పెయ్యల శ్రీనివాసరావు, బొంతు రమణ, పెయ్యల పరుశు రాముడు, జల్లి శ్రీనివాసరావు, ములపర్తి సత్యనారాయణ, గెల్లా రాజేంద్ర, నాతి శ్రీను, సరెళ్ళ రామకృష్ణ, కొన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంతిమయాత్ర జరిగింది.

భరోసాతో బాధ్యతగా ఉంటాం : ఎమ్మెల్యే బుచ్చిబాబు

విశాలాంధ్ర - ఐ పోలవరం : సుస్థిరమైన సమాజమే లక్ష్యంగా అన్నివర్గాల పేదలకు, ఆపదలో ఉన్న అభాగ్యుల పట్ల ఒక భరోసా కలిగి, ఒక బాధ్యతతో కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అన్నారు. ఆదివారం మురమళ్ళ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నియోజకవర్గంలో వివిధ కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 49 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.21 లక్షల 27 వేల 420 రూపాయల విలువైన చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా మేమున్నామనే భరోసా కల్పిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో ఒక బాధ్యతగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుత్తుల సాయి శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ సెల్ డైరెక్టర్ చెల్లి అశోక్, తాళ్ళరేవు మండల టిడిపి అధ్యక్షుడు బాబి, జనసేన నాయకులు జమ్మి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన దాట్ల

విశాలాంధ్ర - ఐ పోలవరం : మురమళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మితమవుతున్న డ్రైన్లు ఇతర అభివృద్ధి పనులను ఆదివారం ప్రభుత్వవిప్ మరియు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామంలో పారిశుద్ధ సమస్యలు పూర్తిగా నివారించడమే లక్ష్యంగా డ్రైనేజ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. వర్షా కాలంలో నీరు నిల్వ ఉండకుండా, ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అధికారులు నాణ్య మైన పనులు చేపట్టాలని ఆయాశాఖల అధికారులకు సూచించారు. గ్రామాల సమగ్ర అభివృద్దే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొంటూ, మురమళ్ళ గ్రామంలో చేపడుతున్న ప్రతిఅభివృద్ధి పనిని ప్రజల అవసరాలను దృష్టిలోపెట్టుకునీ ప్రణాళికబద్ధంగా అమలుచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాకర్లపూడి రాజేష్, స్థానిక పెద్దలు, అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయకంగా మోడరన్ అచీవర్ అవార్డుల ప్రదానం

విశాలాంధ్ర - రామచంద్రపురం : రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఆదివారం మోడరన్ అచీవర్ అవార్డుల ప్రదానోత్సవం స్ఫూర్తిదాయకంగా జరిగింది. ఈ సందర్భంగా మోడరన్ విద్యా సంస్థల అధినేత జివి రావు మాట్లాడుతూ, నవంబర్ 30వ తేదీన నిర్వహించిన మోడరన్ అచీవర్ స్కాలర్షిప్ ఎంపిక కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని, 1480 మంది విద్యార్థులు వివిధ హైస్కూళ్ళ నుండి ఈ ఎంపిక కార్యక్రమానికి హాజరు అయ్యారని పేర్కొన్నారు. వీరిలో 146 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఆదివారం వారికి పురస్కారాలు అందజేసామన్నారు. విజేతలకు ఎలైట్, ప్లాటినం, డైమండ్, గోల్డ్, సిల్వర్ క్యాటగిరి అవార్డులను అందజేసినట్లు తెలిపారు. విద్యార్థుల, తల్లిదండ్రుల ఆసక్తి మేరకు ఇంటర్మీడియట్ కోర్సు తమ కళాశాలలో చదివినట్లయితే ఫీజులో రాయితీ ఇస్తున్నట్టు స్పష్టం చేశారు. ప్రతి అకాడమిక్ ఇయర్ నందు ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడమే కాక, ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పరీక్షలైన జేఈఈ, నీట్, అలాగే రాష్ట్రస్థాయి ఈఎపి సెట్ నందు అత్యుత్తమ ర్యాంకులు, పర్సంటైల్ సాధిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇంటర్ విద్య కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ వైస్ ప్రిన్సిపాల్ పిఎస్ ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సిహెచ్ శ్రీనివాస్ జెఈఈ,నీట్ స్టాఫ్ పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా సోషల్ మీడియా పనిచేయాలి -ఎమ్మెల్యే సత్యప్రభ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు నియోజకవర్గంలోని టిడిపి పార్టీ సోషల్ మీడియా సభ్యులు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ వేగం పెంచాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. ఆదివారం పెదశంకర్లపూడి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సోషల్ మీడియా సభ్యులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువయ్యేందుకు సోషల్ మీడియా శ్రేణులు కృషి చేయాలన్నారు. దివంగత నేత వరుపుల రాజా సోషల్ మీడియా అకౌంట్లు విశేష ఆదరణతో లక్షల మంది అభిమానులు పార్టీ శ్రేణులు ఉండేవారని దురదృష్టవశాస్తూ రాజా పేరు మీద ఉన్న సోషల్ మీడియా అకౌంట్లో హ్యాక్ అయ్యాయని వాటిని తిరిగి పునరుద్ధరించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా విఫలమయ్యాయి అన్నారు. నియోజకవర్గంలోని సోషల్ మీడియా శ్రేణులు పూర్తిగా యాక్టీవ్ అవ్వాలని ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రతి ఇంటికి చేరేలా కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్చి అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ వెలుగులు నాని, సోషల్ మీడియా మండల అధ్యక్షులు పోల్నాటి భగవాన్, గురునాథ్, పెండ్యాల శివ శంకర్, ముప్పన బోయిన ఏసుబాబు, పల్ల ప్రసాద్, లొండ నాని, అమరాధి వెంకటరమణ, జనపరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.